మానవతా సౌరభాలు గుబాళించు సాన్నిధ్యం!



# గురుకృప

జన్మదిన సంచిక



## Inequalitiesని ఎలా తీసెయ్యాలి? బాబా అందరినీ సమానంగా చూస్తారా?

**గురువుగారు :** Social and Economic inequalities తీసెయ్యాలి అని అనడమనే కాన్సెప్టే, సరిగ్గా అవగాహనకొస్తే కరెక్ట్ కాదు. ఎట్లా తీసెయ్యగలవు అసలు? ఎవరన్నా తీసేశారా? ఒక్క ఉదాహరణ నాకు చూపించు.

**భక్తుడు** : బాబా చరిత్రలో అలాంటి సంఘటనలంటే...

**గురువుగారు :** ఎక్కువగా ఈ Social and Economic inequalitiesని పెంచేటువంటి గుణాలు మనలో ఏవైతే ఉన్నాయో, ఆ గుణాలని తీసేసేదానికి మాత్రం ఆయన చెప్పారు, ఆయన ప్రయత్నమూ చేశారు. "అందరిలోనూ ఉండేటువంటి ఒకే పరమాత్మ, నేనే ఉన్నాను. అందరిలోనూ ఉండే చైతన్యం ఒక్కటే" అని చెప్పడం కంటే ఉన్నతమైనటువంటి, ఇటువంటి డిఫరెన్సెస్ని తీసేటువంటి కాన్సెప్ట్ ఇంకొకటున్నదా?

బాబా యొక్క బోధేమిటి?అందరిలోనూ ఉండేటువంటి పరమాత్మతత్త్వం ఒక్కటే అని చెప్పడం. అందరిలోనూ ఉండే తత్త్వం ఒక్కటేనూ. ఆఖరికి వ్యక్తుల్లోనే కాదు, సకల జంతుకోటి, కుక్క రూపం నుంచి, నక్క రూపం నుంచి, ప్రతి జీవిలోనూ ఉండేటువంటిది ఆయనేనూ, ఆయన తత్త్వమేనూ! కుక్కను కొడితే నన్ను కొట్టావన్నారు. దున్నపోతును కొడితే నన్ను కొట్టావన్నారు. పిల్లిని కొడితే నన్ను కొట్టావన్నారు. అంతకంటే Equalities, sense of equalities ఎవరైనా చూపించారా? ఎంత differentiation లేదు? ఎంతటి భేదబుద్ధి లేదు? ఆ జీవికి, తనకూ... సమానత్వం కాదు, అసలు అన్యత్వమే లేదు. ఈ విషయాన్ని చూస్తే ఆయనలాగా సమానత్వాన్ని గురించి ప్రయత్నించినటువంటి వాళ్ళెవ్వరూ లేరు.

అట్లా కాకుండా సమానత్వాన్ని గురించి ప్రయత్నించి సక్సెస్ కావడం, సఫలీకృతం కావడం కూడా జరిగేదీ కాదు.

– సాయిపథం శిరిడీ

సంపుటి : 29
సంచిక : 1



జన్మదిన సంచిక
1 జనవరి 2026





గురుకృప

# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

**- శ్రీబాబూజీ**

## లోపలి పేజీలలో



**పథగామి** 4
- గురుకృప

**సత్సంగభాషణలు** 8
- శ్రీబాబూజీ

14 **శ్రీబాబూజీ ఆరాధన**
- మాగంటి వెంకటేశ్వరరావు

: Centre Pages :
***A Letter to Daddy***
Aradhana 2025
- సాయినాథుని శృతి

నిర్వహణ : **గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు**

**GURUKRUPA**
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

## లభించిన దానితో తృప్తిపడు!

**"యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః ।**

**సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే" ॥**

**నిష్కామకర్మ :** ఫలితం మీద దృష్టి లేకుండా పనిచేయడం. ఫలితము యెడల దృష్టి లేకుండా పనిని చేసుకుంటూ పోయేవారికి సరియైన ఫలితం ఎప్పుడూ లభించగలదు. ఆ లభించిన ఫలితాన్ని తృప్తిగా, సంతోషంగా స్వీకరిస్తూ సాగిపోవాలి. సుఖదుఃఖాలు, లాభ-నష్టాలు ఇలాంటివి ద్వంద్వాలు. వీటిని ఒకటిగా స్వీకరించగల స్థితికి రావాలి! ఎదుటివారిని చూచి, వారి సుఖసంతోషాలను చూచి వెష్టపడటం మాత్సర్యం, అది తొలగిపోవాలి! సిద్ధి, అసిద్ధి అది ఏదయినా ఒకటిగా గోచరించాలి! చేసినదానికన్న ఎక్కువ ఫలితాన్ని కోరేవారుంటారు. చేస్తున్నట్లు నటిస్తూ ఫలితాన్ని పొందుదామనుకొనే వారుంటారు, అసలు చేయకుండానే ఫలితం అప్పనంగా వచ్చేస్తే అనుభవిద్దామనుకొనేవారుంటారు. **ఎన్ని పూజలు చేసినా ఈ మూడువిధాల వారు తమ బుద్ధిని సరిజేసికోనిదే దేవునికి దగ్గర కాలేరు.**

చేసిన పనికి తగిన ఫలితం లభిస్తూ ఉంటుంది. అది ఎప్పుడెప్పుడు ఎంతెంతగా లభించాలి అన్నది దైవంచేత నిర్ణయింపబడుతూ ఉంటుంది. ఆ ఫలితాన్ని ఆనందంగా అందుకొంటూ జీవితాన్ని దేవుని ప్రసాదంగా అనుభవించాలి.

ఒక్కొక్కప్పుడు మన మెతకదనం వలన తగిన ఫలితం లభించని స్థితి ఏర్పడుతూ ఉంటుంది. అపుడు మెతకదనాన్ని వదలిపెట్టి దేవుని ప్రార్థనతో తగిన ఫలాన్ని సాధించుకోవాలి! మంచితనమంటే మెతకదనంకాదు. మెతకదనం ఏ విషయంలోనూ మంచిది కాదు.

ఒకవేళ తగిన ఫలితాన్ని మనంతట మనం సాధించుకోలేని స్థితులు ఏర్పడ్డాయనుకోండి. అప్పుడు దైవమే ఏదో ఒక రూపంలో మన మధ్యకు వచ్చి సారథ్యం వహించి, తగిన ఫలితాన్ని అందేటట్లుగా చేసి మరీ వెళతాడు. అలా వచ్చిన 'మూర్తులనే' మనం పెద్దలు, మార్గదర్శకులు అంటున్నాం. ఏ విధంగా చూచినా మనిషికి అతడు చేసిన పనికి తగిన ఫలితం ముట్టజెప్పబడుతుంది. అది అప్పుడే కాకపోవచ్చు. అప్పుడప్పుడు అందించబడవచ్చు, ఎప్పుడో మనం మరచినరోజున ఎదుట ఉంచబడవచ్చు. దైవం మాత్రం నీవు చేసిన దానికి ముట్టజెప్పకమానడు. ఈ సృష్టిలో ఎవరి కృషీ వృథా పోదు. అతడు పోనీయడు. ఫలితం మీద దృష్టిని వదిలి, కర్తవ్య కర్మను నిర్వహించుకొంటూ..



వెళ్ళిపోవడమే మనం చేయవలసినది. పనిమీద పరిగెత్తుతున్న వాహనానికి ఇంధనమే అందదా! దాని కొరకు వెతుక్కోవాలా! కర్తవ్యము వెంట సాగిపోతున్న మనిషికి కావలసినవన్నీ అవే అందుతాయని వేరే చెప్పాలా!

**ద్వంద్వాలు అంటే జంటలు.** సృష్టిగతమయిన ద్వంద్వాలు కొన్ని ఉన్నాయి. **శీతోష్ణాలు** మొదలయినవి. జీవితగతమయిన ద్వంద్వాలు **సుఖదుఃఖాలు** మొదలయినవి. వీటియెడల మనకు సమదృష్టి కలగడం బోధపడినకొద్దీ అన్నింటిపట్లా సమదృష్టి అదే కలుగుతుంది. సృష్టివ్యూహంలో వీటియొక్క అవసరమేమిటో ఎరిగినకొద్దీ అవి దేవుని లీలలుగానే మనకు భాసిస్తాయి.

శీతాకాలం, వేసవికాలం రెండూ అవసరమే! కాని రెండు కాలాలలోను ఏవో కొన్ని ఇబ్బందులు మనకు కలుగుతూనే ఉంటాయి. ఇబ్బందులు కలుగుతున్నాయికదా అని వాటిని వద్దు అందామా అంటే కాలచక్రం తిరగదు. సృష్టి కథ నడవదు. కనుక ఆ కాలాల పరమార్థాన్ని ఎరిగి, ఏ కాలంలో ఎలా నడవాలో ఆ ఏర్పాట్లు చేసుకుంటూ వాటికి అతీతంగా సాగిపోతున్నాం.

అలాగే కొన్ని సుఖాల్ని కలిగించే సన్నివేశాలు వస్తాయి. కొన్ని దుఃఖాన్ని కలిగించే సన్నివేశాలు వస్తాయి. సుఖమొచ్చినప్పుడు బాగానే ఉంటుంది. దుఃఖమొచ్చినప్పుడు తట్టుకోలేని స్థితి ఏర్పడుతుంది. సుఖమేమిటో, దుఃఖమేమిటో మనకు తెలియాలి. తెలియకపోతే సుఖమొచ్చినప్పుడు ఆ సుఖంలో ఆదమరచి కర్మ భ్రష్టులమవుతాం. అంటే ఆ సుఖాన్ని అనుభవిస్తూ పనిచేయకుండా సోమరిపోతులమై ఏదో కాలక్షేపం చేసేస్తూ ఉంటాం. అలాగే దుఃఖమొచ్చినప్పుడు కూడా! ఇంక ఇదంతా ఎందుకు? ఎవరి కోసం? అంటూ – నిశ్చేష్టులమయి, కర్తవ్యం వైపుకు మళ్ళకుండా కన్నీరు కారుస్తూ ఉండిపోతాం. కనుక వివేకం కోల్పోయినవేళ సుఖదుఃఖాలు రెండూ కర్మ భ్రష్టతకే దారితీస్తున్నాయి. ఇది ఎంత దుష్పరిణామం! ఆలోచించండి.

అలాకాక సుఖదుఃఖాల స్వరూప స్వభావాలను గమనించండి! సుఖం మన ఇంద్రియాలనూ, మనస్సునూ ఉల్లాసపరుస్తుంది. ఆ ఉల్లాసంతో కర్తవ్యాన్ని నిండుగా నిర్వహించడం ద్వారా మరింత మంచి ఫలితాలను సాధించడం జరగాలి! ఉద్యోగికి ప్రమోషనిచ్చేది మరింత బాగా పనిచేయమనా? ఆ సంతోషంలో ఇంటి దగ్గర, శెలవుపెట్టి పడుకోమనా?... మీరే చెప్పండి!

దుఃఖం మనస్సునూ, ఇంద్రియాలనూ కల్లోల పరుస్తుంది. అవి అతలాకుతలం అవుతాయి. తల్లడిల్లుతాయి. ఈ దుఃఖం రెండురకాలు. కాలధర్మంగా మనకు ప్రాప్తించేది ఒకటి. మనకు మనంగా



సృష్టించుకొనేది మరొకటి. ముసలితనం, మరణం మొదలయినవి, కాలగతమైనవి. అవి దుఃఖాన్ని కలిగించినా, మన కొరకు ఆగవు. ఇక మనం చేసుకొనే అవకతవకలవల్ల కొన్ని దుఃఖాలు వస్తాయి. అప్పుడు ఆత్మపరిశీలనతో ఆ అవకతవకలను సరిజేసికోవాలి! మనస్సును కూడదీసుకోవాలి! ఆత్మపరిశీలనతో కూడిన దుఃఖంవల్ల మనస్సు వికసిస్తుంది. తప్పు తెలుసుకొంటుంది. జ్ఞానాన్ని అందుకొంటుంది. ఇలా సుఖదుఃఖాల స్వరూప స్వభావాలను గమనించుకొంటూ ముందుకు సాగుతున్న వేళ ఇటు సుఖంలోనూ, అటు దుఃఖంలోనూ కూడ మనకు దైవమే గోచరిస్తాడు. రెండూ అతని స్వరూపాలే అని మనకు తెలుస్తుంది.

లాభనష్టాలు, జయాపజయాలు మొదలయినవి కూడ ఇలాంటి ద్వంద్వాలే! మనిషికి లాభం కలిగిన వేళ పొంగిపోతాడు. నష్టం కలిగినవేళ కృంగిపోతాడు. రెండు సందర్భాలలోనూ పని చేయకుండా కూర్చుండిపోవడానికి అవకాశముంది. రెండింటిలోనూ దైవాన్ని చూచినపుడు లాభం నుండి ప్రోత్సాహం లభిస్తుంది, నష్టం నుండి గుణపాఠం లభిస్తుంది. అలాగే జయాపజయాల్లో దైవాన్ని చూచినప్పుడు జయంవల్ల ఉత్సాహం పొంగుతుంది. అపజయం వల్ల ఇంకా మనం సంతరించుకోవలసింది ఏమిటో తెలుస్తుంది. కనుక అన్నీ అతడి లీలలే! అన్నీ అతడి లోనివే.

సమదృష్టి కలుగుతున్నకొద్దీ మన మనస్సు తోటివారిని చూసి వెప్టపడటం మానేస్తుంది. వీరు ఇలాగ, వారు అలాగ అనుకోవడం తగ్గిస్తుంది. ఎవరి పరిణామాన్ని బట్టి వారి ప్రవర్తన ఉంటుందని, అదే సమయంలో ఎవరికి కావలసిన శిక్షణ వారికి అందుతూ ఉంటుందనీ గ్రహించుకొంటుంది. **సృష్టి** ఒక శిక్షణాశిబిరంగా దానికి గోచరిస్తూ ఉంటుంది. ఎవరికి కావలసిన శిక్షణ వారు పొందుతున్నట్లు దానికి తెలుస్తుంది. ఆ శిక్షణలోని వైవిధ్యం భగవంతుని లీలా విశేషంగా గోచరిస్తుంది.

మనం అనుకొన్నవి కొన్ని జరుగుతాయి, అపుడు దైవం మనపట్ల ఉన్నాడని సంతోషం కలుగుతుంది. కొన్ని జరగవు. అప్పుడు ఇంత నమ్మినా ఇదేమిటా అని బాధ కలుగుతుంది. అన్నీ జరిగితే బాగుండును అని మన ఉద్దేశ్యం. కాని ఎప్పుడూ అలా జరగదు. కొన్ని జరగనివి ఉంటాయి. మరేమిటి, అపుడు దైవం మనపట్ల లేనట్లా? మనకు భక్తి చాలనట్లా? ఆయనకు శక్తి చాలనట్లా? పనులెందుకు జరగడం లేదు?

మన ఇంట్లో చిన్నబాబు ఉంటాడు. వాడు మనచుట్టూ తిరుగుతుంటాడు. మనం చేస్తున్న ప్రతి పనినీ గమనిస్తూ ఉంటాడు. ప్రతి దాంట్లోనూ కొంత వాడూ వేలు పెట్టాలని చూస్తూ ఉంటాడు.



తెల్లవారిలేస్తే మనం అనేక రకాలయిన వస్తువులతో పనిచేస్తూ ఉంటాం. వాడు వెంట తిరుగుతూ 'అమ్మా! ఇదివ్వవా, అదివ్వవా' అని అడుగుతూ ఉంటాడు. ఒకసారి చూస్తాడు, చూసి ఇస్తాను, ఏది నేనూ చేస్తాను అని గారాం పోతాడు. ఆ అడగబడినవి ప్రమాదం లేనివి అయితే మనం వాడికిస్తాము. ఇచ్చేటపుడు రెండూ ఆలోచిస్తాము. ఈ వస్తువు వల్ల ప్రమాదం జరగకూడదు, వీడి వల్ల వస్తువు పాడు కాకూడదు. అలాంటి వస్తువులను ఎంచి, వాడికి ఇస్తుంటాం. వాటితో వాడు ఆడుకొంటూ ఉంటాడు. వాడు అంతటితో ఊరుకోడు. ఆడుతూ, ఆడుతూ, తండ్రి గడ్డం గీసుకోవడం చూస్తాడు. "నాన్నా! నాకు కూడా అదివ్వవా అని అడుగుతాడు. తండ్రి ఆ రేజర్‌ని ఇస్తాడా? ఈయగలడా? ఇస్తే ఆ తరువాత ఆ పిల్లాడి పరిస్థితి ఏమిటి? తండ్రి ఈయడు. పిల్లవాడు ఏడుస్తాడు. అప్పుడు తండ్రికి కొంచెం బుర్ర పని చేస్తుంది. వాడికి కనబడకుండా రేజర్‌లోని బ్లేడు మాయం చేసి ఉత్త రేజర్‌ను వాడి చేతిలో పెడతాడు. **దీన్ని మోసం అందామా? రక్షణ అందామా?** సరిగ్గా దేవుని చర్యలు ఇలా ఉంటాయి. మనం అడిగిన వాటిలో మనకు ప్రమాదం లేనివి నిజంగా  అవసరమైనవి అతడు తప్పక ఇస్తాడు. ప్రమాదకరమైనవి, అవసరంలేనివి అడిగినప్పుడు అతడు మౌనం వహిస్తాడు. మనం మరీ గోల చేస్తే ఇస్తున్నట్లు నటిస్తూ మనలను రక్షించుకుంటూ పోతాడు. వైష్ణవ మాయను చూపుతాడు. ఇప్పుడు చెప్పండి. దేవుడు ఇలా చేయడం ధర్మం కాదా? మనం మన చిన్నపిల్లవాడితో ఎలా ప్రవర్తిస్తున్నామో దేవుడు మనతో సరిగ్గా అలానే ప్రవర్తిస్తున్నాడు, ఏమంటారు? ఆలోచించి చూడండి".

రవీంద్రుడు ఒకచోట అంటాడు. "స్వామీ! నిన్ను నేను చాలా అడుగుతూ ఉంటాను, అందులో కొన్నింటిని ఇస్తావు నీవు. కొన్నింటిని ఈయకుండా తప్పించుకొంటావు, "స్వామీ! ఇచ్చిన వాటికి కృతజ్ఞుడను. ఈయని వాటికి మరింత కృతజ్ఞుడను. ఎందుకనో తెలుసా నాకు తోచినపుడల్లా, తోచినవల్లా నేను నిన్ను అడుగుతూ ఉంటాను. నీవు ఓర్పుగా ప్రేమతో వింటూ ఉంటావు. అందులో నాకు ఈయదగినవి ఏవో నీవే ఎంచి మరీ ఇస్తావు. ఈయకూడనివి ఏవోకూడా ప్రేమతో నీవే గుర్తించి, వాటిని నాకు ఈయకుండా రక్షిస్తూ ఉంటావు. ప్రభూ! ఏమి నీ కరుణ! తెలిసీ తెలియని మానవుణ్ణి ఎంత ఓర్పుతో, నేర్పుతో నడిపించుకొంటూ వస్తున్నావయ్యా! **"అడిగింది ఈయడం నీ ప్రేమకు చిహ్నం". అది మానవుడు గుర్తిస్తాడు. అతడు నిన్ను కీర్తిస్తాడు కూడా! అడిగింది ఈయకుండా ఉండటం ఉన్నదే అది నీ మరింత ప్రేమకు చిహ్నం.** దానిని సామాన్యంగా మానవుడు గుర్తించలేడు.



గుర్తించలేక నీవైపు కోపంగా చూస్తాడు. కాని తరువాత ఎప్పటికో తెలుస్తుంది. అప్పుడు అది నీవెందుకు ఈయలేదా అన్నది. 'ఓహో! ఇందుకా ఈయబడనిది' అని అప్పుడు ఆశ్చర్యపోతాడు. నీ ముందుచూపును తాను ముందుగానే గ్రహించనందుకు నొచ్చుకుంటాడు. స్వామీ! నీ ప్రేమకు నా జోహార్లు!" ఇలా రవీంద్రునిలా మనం కూడా సాయి ముందు మోకరిల్లుదాం. ఆయన ఇచ్చినదే ప్రసాదంగా స్వీకరిద్దాం. ఆయన భాషను గమనించుకుంటూ, అవధులెరుగని సద్గురుప్రేమను అనుభవిద్దాం. **– సంకలనం : గురుకృప**

## పూజ్య శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ సత్సంగభాషణలు

## 22 జనవరి 2004, శిరిడీ

**(గత సంచిక తరువాయి) :**

**భక్తుడు :** గురూజీ! "నువ్వు చూసేదంతా కలిపితే నేను" అన్నారు కదా బాబా. అది అర్థం కాలేదు సార్.

**గురువుగారు :** నెమ్మదిగా అర్థమవుతుంది. నువ్వు చూసేదంతా కలిపి చూడు తెలుస్తుంది, ఎట్లా కలుపుతావో? నువ్వు చూసేదంతా ఎట్లా కలుపుతావో ఒకసారి కలిపి చూడు, ముద్ద కలిపినట్టు. ఎలా కలుపుతావు? కలిపి ఎలా చూస్తావు? అది నోటి మాటలతో చెప్పేదానికంటే ఎవరికి వాళ్ళు చూసుకోండి. చిన్న సింపుల్ విషయమే కదా! నువ్వు చూస్తున్నావు. దేనినో చూస్తున్నావు. ఈ చూసేదంతా కలిపి చూడండి. నన్నడగటమెందుకు?

**భక్తుడు :** మనం చేసే ప్రార్థనలు బాబాకు అందాలంటే ఎలా చేసుకోవాలి? కొన్నిసార్లు ఆన్సర్ రాదు సార్.

**గురువుగారు :** బాబాకు అందడమే కదా నీకు కావాల్సింది? బాబాకు అందుతుంది. నీకు ఆన్సర్ ఇవ్వాల్సిన అవసరం ఏముంది? ఆయన ఆన్సర్ ఇవ్వాలనుకున్నప్పుడు ఆయన ఇస్తారు. నువ్వు ప్రార్థన చెయ్యాలనుకున్నప్పుడు నువ్వు ప్రార్థన చేస్తుండు. ఇప్పుడు మీరు నన్ను ప్రశ్నలేశారు. అన్నిటికీ నేను సమాధానం చెప్పానా?

**భక్తుడు :** చెప్పలేదు సార్!

**గురువుగారు :** చెప్పలేదు. మరి అవి నాకు చేరినట్లా, చేరనట్లా?



**భక్తుడు :** చేరినట్లే, కానీ మీరు గమ్మునుంటారు.

**గురువుగారు :** అట్లాగే బాబా కూడా గమ్మునుంటారు. ఎందుకు గమ్మునుంటారో తర్వాత తెలుస్తుంది.

**భక్తుడు :** నెగెటివ్ స్ప్రెడ్ అయినంత ఫాస్ట్‌గా ప్రేమ స్ప్రెడ్ కావట్లేదు సార్. ఈ నెగటివిటీని ఆపుకోవాలి, అది ఒక మనిషి మీద ఇట్లా form అయ్యింది... అది ఫాస్ట్‌గా form అయిపోయింది సార్. కానీ love and affection form కావడానికి చాలా టైం తీసుకుంటుంది, ఒకవేళ వచ్చినా కూడా దాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టమైపోతుంది.

**గురువుగారు :** దాన్ని సులభం చెయ్యడానికే సత్సంగం. దానికి నేను చెప్పింది ఇందాక అదే. ఎందుకంటే ప్రేమ అనే అనుభవం మనకు చాలా తక్కువ ఉంది. ఎందుకో మీకు కలిగింది ఒక ప్రేమ. అది అంతో, ఇంతో, ఒక చిన్న ఇంత కలిగింది నామీద. దాన్ని వృద్ధి చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. అప్పుడు మిగతావి కూడా తగ్గిపోతాయి. నేను ఫస్ట్ చెప్పిందదే, దాని కోసంగానే సత్సంగం చేయండి. మనం సరిగ్గా చేస్తున్నామా లేదా అనేదానికి, సత్సంగానికి బయట మనం చేసేటువంటి పనులు చెప్తుంటాయి. ఇక్కడ సత్సంగం చేస్తే, బయట మనలో మార్పు రావాలి. మన ఆలోచనా విధానంలో, మన ప్రవర్తనలో, మన ఆచరణలో మార్పు రావాలి. ఆ మార్పు రాకుండా అయితే మాత్రం మీరు సరైన పద్ధతిలో సత్సంగం చేయడం లేదు. చెట్టును బట్టి కాయ. కాయను బట్టి చెట్టును నిర్ణయించాలి. బయట మన రిజల్ట్ ఎట్లా ఉంది? సత్సంగంలో కూర్చొని కూడా అవి చేస్తున్నామా ఇంకా? సత్సంగాలను కూడా వాటికి మనం ఉపయోగ పెట్టుకుంటున్నామా? అవి ఆలోచించుకోండి. మనలో పరివర్తన తేనటువంటి సత్సంగాలు అవసరం లేదు. సత్సంగాలు మీకోసంగానే చేసుకుంటున్నారు, బాబా ప్రచారానికి కాదు. బాబా గురించి ప్రక్కనవాళ్ళకి చెప్పి, వాళ్ళందరినీ మన పార్టీలో చేర్చేదానికోసం కాదు. పార్టీ ప్రచారం కాదు. మీలో ఉండే ప్రేమను మీరు వృద్ధి చేసుకొని, ఈ ప్రేమ అనేటువంటి అగ్నిలో మనలో ఉండే బలహీనతలన్నింటినీ కూడానూ భస్మం చేసేదానికి ఒక ప్రాసెస్ మాత్రమే. అది ఎప్పుడూ మనం గుర్తుపెట్టుకోనుండాలి. దానికి అడ్డాలు వెయ్యొస్తాయి. సత్సంగంలోనూ వస్తాయి, బయటా వస్తాయి. సత్సంగంలో దీన్ని మనం తీసుకొని, ఈ శక్తిని తీసుకొని, బయట మనం ఇంప్లిమెంట్ చెయ్యాలి. ఆచరణలో పెట్టాలి. బయట మళ్ళా కొన్ని ఇబ్బందులొస్తాయి. మనలో ఉండే బలహీనతలు కొన్ని తెలుస్తాయి, బయట ప్రపంచంలో.



మళ్ళా వాటిని సత్సంగంలో పోగొట్టుకోవాలి. మళ్ళీ బయటకు పోయి మళ్ళీ వర్కవుట్ చేసుకుంటుండాలి. అట్లా ఎప్పటికప్పుడు మనం దృష్టిలో పెట్టుకొని, మనల్ని మనం ఆత్మపరిశీలన చేసుకుంటూ చేస్తే, ఆ సత్సంగం కరెక్ట్‌గా ఉంటుంది. మనకు ఇంకా బాబా యొక్క రక్షణ, బాబా యొక్క మహిమ అనుభవమవుతుంది. లేకపోతే, చాలామందికి ఏంటంటే మొదట మొదట కొంత అనుభవమవుతుంది. ఆ తర్వాత పోయేటప్పటికి మాకు పనులు కావడంలేదే అంటారు. ఎందుకు కావడంలేదో ఆలోచించుకోండి.

**భక్తుడు :** మనం చేసే పొరపాట్ల వల్ల కూడా మనకు వచ్చే రిజల్ట్స్ రావా సార్?

**గురువుగారు :** ఇందాక నేను చెప్పినట్టుగా ఒక పిల్లవాడున్నాడు, ఈ ఇచ్చేటువంటివి... మీరు చెప్పినటువంటి మహిమలు, ఇందాక చెప్పినట్టుగా వీటి మీదేమీ ఆధారపడి లేవు. ఇప్పుడొక చిన్న పిల్లవాణ్ణి స్కూలుకి పంపించాలి. స్కూలుకి పంపించేటప్పుడు చాక్లెట్లిస్తాం. సినిమాకు తీసుకొని పోతానంటాం, సైకిల్ కొనిస్తానంటాం, డ్రెస్ కొనిస్తానంటాం. ఎట్లోకట్లా స్కూలుకి పంపించడానికి ప్రయత్నం చేస్తాం. బాబా కూడా మనల్ని... ఇందాక నేను చెప్పినటువంటి ఈ ప్రేమతత్వాన్ని మనం అవగాహన చేసుకొని, ఆచరణలో నిలుపుకోవడానికోసంగానే ఇవన్నీ చేసేది, ఈ మహిమలు, మనకిచ్చేటువంటి రక్షణ, ఇదంతా. మనం వాటిపాటికి అవి తీసేసుకొని స్కూలుకి పోకుండా కూర్చున్నావనుకో, ఇస్తావా? మళ్ళా మనం తెలుసుకొని, లేదు లేదు నాకు ఇవ్వు బాబా చాక్లెట్లు, నేను స్కూలుకి కూడా పోతానంటే, చాక్లెట్లూ ఇస్తారు, స్కూలుకీ పంపిస్తారు. ఎందుకు మనకు ఇవన్నీ చేస్తారు బాబా అనంటే... అది రావడానికోసం. నిజంగా మనకు అవసరమొచ్చిన రోజున, అది వేరే విషయం. చేస్తారు, ఆయన రక్షణ ఎటూ ఉంటుంది. అది వేరే విషయం. మనం ఎన్ని చేసినా ఆయన రక్షణ ఎటూ ఉంటుంది. ఈ చిన్నచిన్నవి ఉన్నాయి చూశారా, మీరడుగుతుంటారే, ఆ చిన్న చిన్న వాటి సంగతి చెప్తున్నాను. వాటివల్ల మీ జీవితమేమీ నాశనమైపోదు, ఏం కాదు. కానీ ఇంకా చెడిపోతారు. గారాబం చేసినట్లన్న మాట. అందుకని అది తెలుసుకుంటూ ఉంటే చాక్లెట్లు పాటికి చాక్లెట్లూ వస్తుంటాయి, మనం స్కూలుకీ పోతుంటాం. చాక్లెట్లు, చాక్లెట్లు కాదంటే సైకిలు, సైకిలు కాదంటే డ్రెస్, డ్రెస్ కాదంటే సినిమాలు, అన్నీ ఇస్తారు, కావలసినంత. ఇంకేంటి నాన్నా?

**భక్తుడు :** మొహమాటం... దానివలన కొన్ని అడగాలనుకుంటున్నాం, అడగలేకపోతున్నాం మొహమాటం వల్ల.



**గురువుగారు :** ఎవరిని?

**భక్తుడు :** వాళ్ళేమన్నా అనుకుంటారా ఇట్లాగా, అట్లాగా అనుకొని. Suppose, ఫ్రెండ్ వాళ్ళ రూమ్‌కి వెళ్ళాము సార్, వాళ్ళేమన్నా అనుకుంటారా, లేకపోతే నన్ను allow చేస్తారా, లేదా? అట్లా అనుకుంటుంటాం సార్.

**గురువుగారు :** అనుకో, తప్పేముంది? దానివల్ల ఏమైపోతుందట? పోవు, అంతేకదా. నాకర్థం కాలేదు నీ ప్రశ్న. మొహమాటం ఉంటే మంచిదే. అంటే మొహమాటం లేకుండా సిగ్గు లేకుండా ఉండాలంటావా, ఎట్లా? వాళ్ళేమన్నా అనుకోవచ్చు. నిజంగానే అనుకోవచ్చు. తప్పేముంది? కొంతమంది అనుకుంటారు, కొంతమంది అనుకోరు. దాంట్లో పెద్ద విశేషమేముంది?

**భక్తుడు :** సార్! బాబాను ఏదైనా అడిగినప్పుడు కొన్ని ఆగుతాయంటున్నారు కదా...

**గురువుగారు :** నేననడంలేదు. మీరంటుంటే వింటున్నాను.

**భక్తుడు :** ఎందువల్ల సార్?

**గురువుగారు :** చెప్పాను కదా! కొన్ని మనకు అవసరం లేనటువంటివి, కొన్ని మనం కోరినటువంటివి మనకు మంచివి కాకపోయినా ఆగుతాయి. రెండోది మనకు నేర్పించడానికే ఆగుతాయి. మనలో నిజంగా వచ్చినటువంటి ఆ అనుభవాన్ని తీసుకొని మనం ఎంతవరకు ఉపయోగపెట్టుకుంటున్నాం దాన్ని, మనలో ఎంత పరివర్తన తీసుకురాగలుగుతున్నాం అనే దానిమీద ఆధారపడి ఉంటుంది. రకరకాల కారణాలుంటాయి. నిజంగా మనకు, మన జీవితానికి సరైన రక్షణ కావాల్సిన అవసరమొచ్చినప్పుడు మాత్రం చేస్తారు బాబా. అవేమీ ఆగవు.

**భక్తుడు :** సార్! బాబా దగ్గర పన్నెండు గంటలు సచ్చరిత్ర చదవడమనేది చేయగలుగుతున్నాం. బాబా అంటే ఇంట్రెస్ట్ ఉంది కనుక చెయ్యగలుగుతాం. అదే ఇంట్రెస్ట్ ఉన్నప్పటికీ కూడా నామం నాలుగు గంటలు కాదు, కనీసం ఒక్క గంట కూడా కూర్చొని చెయ్యలేకపోతున్నాం సార్.

**గురువుగారు :** అందుకనే నేను చెప్పింది ఇందాక. ఇటూ ఉండగలగాలి, అటూ ఉండగలగాలి. ఇది చెయ్యలేకపోతున్నాం అనే మాట రాకూడదు. అది వచ్చిందంటే ఎందుకు చెయ్యలేకపోతున్నాం అని పట్టుదలగా కూర్చోవాలి. మళ్ళీ కూర్చుంటాం, మళ్ళీ కూర్చుంటాం. ఇది ఎక్కువ, అది తక్కువ అని కాదు. చెయ్యలేకపోవడం అనేది ఎందుకుండాలి మనకు? ఏదైనా చెయ్యలేకపోతున్నాం అనంటే బాబాకిష్టం లేనటువంటి పనులకు మాత్రమే అది వర్తిస్తుంది. అది చెయ్యలేకపోతున్నాం అనాలి,



అంతే! ఇంకా మిగతా వాటిల్లో మాత్రం ఎందుకు చెయ్యలేకపోతున్నాం అనే పట్టుదల రావాలి. సాధించాలి దాన్ని ఎట్లాగైనా.

**భక్తుడు :** క్లియర్‌గా అర్థం కాలేదు సార్! మన ఇంట్రెస్ట్ బాబా మీద ఉన్నప్పటికీ కూడా, ఒక యాక్టివిటీ... పారాయణలో చాలా హ్యాపీనెస్ వస్తుంది. ఇక్కడేమో టైం తెలుస్తుంటుంది, ఒక్క గంట అవ్వగానే ఇక అంత యాక్టివ్ పార్టిసిపేషన్‌లాగా ఉండదు. పారాయణలాగా ఉండటం లేదు, ఎప్పుడూ టైం చూసుకుంటుంటాం. మన object of love ఒక్కటే అయినప్పుడు, డిఫరెన్సెస్ ఎందుకు వస్తున్నాయి?

**గురువుగారు :** రకరకాల కారణాలుంటాయి దానికి. సరిగ్గా చదివి తెలుసుకోవడంలో ఎక్కడో మనకు తెలియకుండా ఒక ఈగో శాటిస్ఫాక్షన్ ఉంటుంది. అది ఊరకనే కూర్చొని బాబా రూపాన్ని మాత్రమే చూస్తుంటే ఉండదు. బాబా పారాయణతో పాటు ఎక్కడో లోపల ఇంకొకటి కూడా ఏదో ఉంది వ్యవహారం. అది శాటిస్‌ఫై అవుతుంది కనుక అది చెయ్యగలుగుతున్నాం, ఇది చెయ్యలేకపోతున్నాం. ఒక్క object పట్లే ప్రేముంటే మాత్రం ఇదీ చెయ్యగలగాలి, అదీ చెయ్యగలగాలి.

**భక్తుడు :** సార్! బాబాతో అటాచ్మెంట్‌లోనే ఉన్నామనేది చెక్ చేసుకోవడం ఎట్లాగా?

**గురువుగారు :** మనం చేసే పనులు. మనం చేసే పనులు ఎలా ఉన్నాయి? బాబా ఎప్పుడూ నా దగ్గర ఉండేటట్లు, గుర్తు పెట్టుకోవడం ఎట్లా? అని మొన్న ప్రశ్న వేశావు. మళ్ళా అడుగు అన్నాను. నువ్వు మళ్ళా అడగలేదు, మళ్ళా నేనే అడగాల్సి వచ్చింది గుర్తుపెట్టుకొని. ఊఁ?

**భక్తుడు :** ఆఁ, అడుగుతున్నాను సార్! ఒక్కొక్కటి వరుసగా అడుగుతూ వస్తున్నాను.

**గురువుగారు :** ఇప్పుడు నేను నీ చేతికి ఒక లక్ష రూపాయలిచ్చి హైదరాబాద్‌లో ఎవరికో ఇవ్వమన్నాననుకో, వెంటనే బయలుదేరి వెళ్ళు అన్నాను. దారిలో పోయేటప్పుడు ఎట్లా గుర్తు పెట్టుకుంటావు దాన్ని, అది విలువైనదైతే? మనం ఏమి చేస్తున్నా, ప్రయాణం చేస్తున్నా, ప్రక్కనవాడితో మాట్లాడుతున్నా అట్లట్లా తడుముకుంటావు. ఉందా, ఎవరన్నా కొట్టేశారా అని ఇట్లిట్లా అనుకుంటావు. అది నీ బుర్రలో ఒకవైపు ఉండిపోతుంది అట్లాగే. అట్లా ఉండాలి బాబా. అది పోయేకొద్దీ పోయేకొద్దీ ఎట్లా అవుతుందనంటే, ఇప్పుడు నేను మాట్లాడుతుంటే నా మాటలు వింటున్నావు. ఒక్కసారి నేను మాట్లాడటం ఆపాను. అక్కడెవరో మైకు పెట్టున్నారు. అవి వినిపిస్తాయి. మళ్ళా మాట్లాడాను. అవి వినిపించవు, ఇవి వినిపిస్తాయి. ఇప్పుడు నేను మాట్లాడేటప్పుడు అవి వినిపించడం లేదా?



వినిపిస్తున్నాయి. కీచురాయి శబ్దం, అక్కడ ఫ్యాన్ శబ్దం, అవన్నీ వినిపిస్తూనే ఉన్నాయి ఇప్పుడు మనకు. కానీ మన దృష్టి దానిపైన లేదు. బాబా యొక్క స్ఫురణ మనకలా ఉండాలి. ఆ కీచురాయి సౌండ్‌లాగా ఉండాలి. మనం చేసేటువంటి పనులన్నీ కూడానూ ఇప్పుడు నేను మాట్లాడే మాటల్లాగా ఉండాలి. పనులు చేస్తున్నంతసేపూ దాని మీద ఉంటుంది. పని ఆపామో, ఆ కీచురాయి సౌండ్ లాగా బాబా మీద నిలిచిపోవాలి. అదీ మనం సాధించాల్సింది. ఈ లోపల గుర్తు పెట్టుకొనేదానికి ఇవి. ఇందాక నేను చెప్పినటువంటివి. మీకందరికీ 'బాబా' అనేటువంటి లక్షరూపాయలిచ్చాను నేను. ఊరికినే ఉదాహరణకు చెప్పడం కాదు. ఇచ్చాను. దాన్ని అజాగ్రత్తగా పారేసుకుంటారా? జాగ్రత్తగా తడుముకుంటూ చూసుకుంటూ పోతారా? మీరే ఆలోచించుకోండి.

**భక్తుడు :** సార్, రోజూ ఏదో ఒక బాబా యాక్టివిటీ పెట్టుకుని, మనకేదన్నా ఒక కోరిక తీరాలి అనేది పెట్టుకొని బాబా పని కోసం వెళతాం సార్. అక్కడ భావన ముఖ్యమన్నారు కదా సార్. ఒక ప్రక్కనేమో ఇది చేస్తూవుంటాము, ఒక ప్రక్కన మానసికంగా నాకు ఇది జరగట్లేదు, ఇది జరగట్లేదు అనే ప్రెజర్ వస్తుంటుంది సార్.

**గురువుగారు :** అందుకనే నేను చెప్పింది. వీటికీనూ, మనం చేసేదానికీ లింక్ పెట్టుకోకండి. మనం చేసేటువంటిది, మనం ప్రేమించాం కనుక మనం చేస్తాం. మన ప్రేమకు చిహ్నం క్రింద చేస్తాం. పనులవుతాయనే బిజినెస్ కాదు. నువ్వు చేసే పనుల వల్ల ఆయనకేంటట ఉపయోగం? ఎందుకు చేస్తున్నాం అనే విషయం గుర్తుపెట్టుకోవాలి. ఈ పని చేస్తే, ఈ బాబా పని చేస్తే నీకు బాబా ఈ పని చేస్తారు. నాకది చేస్తే నీకిది చేస్తాను, ఈ రోజు పూలు కుడితే నీకు ఉద్యోగం వస్తుంది. ఈ లింకులు కాదు. నువ్వు పూలు కుట్టేటువంటిదిగాని, నువ్వేదైనా బాబా పనిచేస్తే బాబా పట్ల ప్రేమతో చేస్తావు. **నువ్వు బాబా పట్ల ప్రేమతో చెయ్యి, నీ పనులన్నీ బాబా ప్రేమతో చేస్తారు. ఏం చేయకపోయినా చేస్తారు.**

**– శ్రీబాబూజీ**

-: సంపూర్ణం :-

**గురుబంధువులు తమ అనుభవాలు, అనుభూతులు, శీర్షికలు పంచుకునేందుకు ఈ క్రింది మాధ్యమాలను ఉపయోగించుకొమ్మని మనవి.**

**Mail : gurukrupa@saimail.com Mob. & Whatsapp : 83672 00045**

**పూర్వ సంచికలకై : gurukrupa.info**



# శ్రీబాబూజీ ఆరాధన

"ప్రజలందరి నోట సాయినామం పలకాలి! సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి" అన్న మహోన్నత ఆశయ దీప్తికి పరవశించిన ప్రకృతి ప్రతీ నిమిషాన్ని ఆ పరమపావనుని మాటను పరిపూర్ణం చేయడానికై ఉవ్విళ్ళూరుతుంది, గమనాన్ని మార్చుకుంటుంది. "ప్రజలు చీమల బారుల్లా" శిరిడీ క్షేత్రం చేరతారన్న శ్రీసాయివాక్కు ఈనాడు నిత్యసత్యంగా ఎలా దినదిన ప్రవర్ధమానమవుతోందో అలానే సాయిభక్తులందరూ "సాయిప్రేమామృతధారలలో తడుస్తూ, సాయిజ్ఞాన సౌరభాల మత్తులో ఆనందంగా నర్తిస్తూ సాయివంటి దైవంబు లేడోయి లేడోయి అంటూ ఏక కంఠంతో గానం చేయాలన్న" శ్రీబాబూజీ ఆశయాన్ని తమ చర్మచక్షువులతో అనుభూతిప్రదం చేసుకుంటున్నారు. ఆ అనుభూతులను మీరూ మీ జీవిత పర్యంతం పదిలం చేసుకోవాలనుకుంటున్నారా? అందుకు సరైన వేదిక, జన్మజన్మల పర్యంతం నిండైన ఆనందాన్ని నింపుకునే వేడుక శిరిడీలో జరిగే "శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ ఆరాధనా మహోత్సవాల" అనుగ్రహ సంబరం. మీరు చదవబోతున్న ఈ శీర్షిక కనీసం రవ్వంతైనా ఆ వేడుకలోని అవ్యక్తానుభూతిని అక్షరాలలో పంచుకోలేదని మిమ్మల్ని ముందుగానే నిరుత్సాహపరుస్తున్నందుకు క్షమించండి.

**నిత్య నివేదన – ఆరాధన:**

వారం రోజుల పాటు మహామహితాత్ములైన శ్రీబాబూజీ మహాసమాధి పర్వదినాన్ని పురస్కరించుకొని వారి ప్రేమైక లోగిలి శిరిడీలో, తల్లిలాంటి వారి ఒడిలో సేదదీరేందుకు బిడ్డలందరూ కలిసి సమిష్టిగా, ఆనందాతిరేకాల వృష్టిగా జరుపుకునే ప్రేమ సంబరం ఆరాధనా మహోత్సవం. వారి ఆశయం ఎంతటిదంటే, ఎల్లలులేని ఆకాశమంతటిది. పరమ గురువులు శ్రీసాయి ప్రతిష్ఠా పర్వదినాన జననమొంది, వారి గురుదేవుల జన్మదినాన దేహానికవ్వల దివ్యమూర్తియై భాసిల్లుతున్న ఆ పరమ పావనుని తన కడుపులో దాచి పెట్టుకుంది శిరిడీ నేలతల్లి. శ్రీసాయితో లేశమాత్రం దారంపోగు బంధమున్నా సరే వారిని, వారితో పాటు వారి బంధుమిత్రులను శ్రీబాబూజీ శ్రీసాయినాథుని చెంతకు చేర్చారు వారి కృపావర్షంతో. శ్రీబాబూజీ ఆశీస్సులతో ఎన్నో పోగుబంధాలు ఈనాడు శ్రీసాయితో ప్రేగుబంధాలయ్యాయంటే అతిశయోక్తి కాదు. జీవిత పర్యంతం శ్రీసాయితోనే అనుగమించిన ఆ సద్గురునాథుడు తమ విదేహముక్తికి కూడా, ఏ సమయమైతే వారి బిడ్డలందరూ జనసమ్మర్థం లేకుండా శ్రీసాయి ఒడిలో సేదదీరుతారో, ఆ సమయాన్నే ఎంచుకోవడం వారి సర్వజ్ఞతను,

(తరువాయి 15వ పేజీలో)



# A Letter to Daddy

ARADHANA 2025

## Dearest Daddylu

*As Aradhana ends,*
*I find myself thinking not*
*about what we did,*
*but about what I felt.*

*I'm left holding a week full of moments*
*that felt like whispers from you;*
*small moments that felt like your presence woven*
*through our days.*

## Aradhana Has Arrived

*Each year, Aradhana begins long before the schedule says it does.*
*It starts before the clock strikes or the date changes on the calendar.*

*It begins with sound.*

*It begins with the laughter of children carrying pots of plants from the nursery, with the first thread of Sai namam floating in the air,*
*soft as breath, steady as time, with the clinking of huge vessels and the rattle of Annaprasadam trolleys rolling down*
*the tar road.*

*These sounds rise like a chorus,*
*and suddenly, without any announcement,*
*Aradhana begins.*

## The Small Choices That Bring Us Home

*Many Gurubandhus save throughout the year just to attend this week-long gathering.*
*Many temptations turned down,*
*every leave carefully saved.*

*Even on the hardest days at work,*
*they still show up,*
*to save every leave possible to be with you.*

*Being in Shirdi for Aradhana*
*is the result of hundreds of quiet choices.*

*Nothing grand, nothing dramatic,*
*just deeply intentional, loving steps*
*taken throughout the year to spend a few days at your feet.*

## Mandir as an Extension of Saipatham

*Going to the mandir these last few days felt like walking into another dimension of Saipatham.*

*I kept seeing the same familiar faces in the long queues, smiling silently at one another in front of Baba, inside Dwarakamai, and around the corner from Chavadi.*

*Hearing our namam inside the samadhi mandir always made my heart smile in recognition.*

*We rarely speak inside the temple premises,*
*yet our silent presence beside one another feels like home.*

*There is an unspoken understanding.*
*We stand there for the same reason,*
*drawn by the same love,*
*held together by the same thread: you.*

## Offering You What Is Already Yours

*Offering naivedyam often felt surreal.*

*This entire life, everything I have, is your prasad.*

*And yet, every morning and evening,*
*I take a small portion of that very prasad*
*and stand before you whispering in my heart,*
*"I offer back to you what has*
*always been yours."*

*A drop of the ocean returned to the ocean.*

## *Satsang as a Mirror*

*Morning and evening satsangs were filled with wholehearted laughter.*

*Your voice, full, warm and intimately familiar,*

*and that deep chuckle seemed to rise from the speakers as if you were sitting right there with us.*

*You spoke of simple, practical things with the tenderness of a father.*

*Then, with the same ease, you spoke of states of consciousness I doubt we fully understood yet all of us enjoyed.*

*The new songs, the soft visuals on the screen,*

*each felt like a garland at your feet.*

*Those satsangs felt like home, as though you were right here with us, continuing a conversation that never truly ended.*

*At times it felt like you were speaking*

*directly to the quietest corners of our being.*

## *The Kitchen: Where Love Takes Form*

*The kitchen was the heart of this Aradhana.*
*Every meal felt like a blessing,*
*like a small festival unfolding on a plate.*
*Each time, we walked in with the same curiosity.*

*"What's special today?"*

*The joy of tasting fresh organic food, the mystery of identifying ingredients, the playful chants of the mobile-serving kids, the aunties jumping queues with heroic determination, the warm, exhausted smiles of our chefs, the blackboard menus written with colourful care;*
*each detail carried its own story.*

*All of this became the background music of the Annaprasadam hall.*

*This was where we gathered as one family, plate in hand and heart open.*

*This was the real flavour of Annaprasadam.*
*Food made with love truly tastes different.*

*No wonder, Daddy. Every night we went to sleep thinking, "I wonder what will be for lunch tomorrow."*

## *When Devotion Turns Into a Garden*

*Your one gentle sentence, that you did not like plucking flowers, has quietly transformed the way we decorate. What began as a simple preference has grown into an entire philosophy of beauty without harm.*

*Living plants, sustainable materials, traditional weaving techniques, leaf-weaving workshops, reusable décor shared across satsang centres; all of it shaped this year's Aradhana into a kind of wonderland.*

*Mushrooms, birds, creepers, flowers;*
*alive, playful, tender; a dreamland grown from devotion, a world built by love, not waste.*

*It felt as though we were walking inside a story, one written by nature and guided by your smile.*

## *The Children Who Carry the Future*

*The little ones running around the empty medical camp in the evenings,*
*hugging each other for warmth in the cold,*
*inventing games only they understand.*

*Their laughter fills the air with a brightness nothing else can create.*

*These small, simple joys, these secret adventures, add colour, movement, and sparkle to these days.*

*One day, these tiny moments will become the stories of their beautiful childhood.*

*What a blessing, Daddy, to have a childhood held by love.*

## *Where Strangers Become Family*

*A group of volunteers arrives from*
*different places, different backgrounds,*
*different walks of life, and within days, they become inseparable, bonded for life.*

*People can arrive alone*
*and leave with forty siblings.*

*Only here, Daddy, can strangers become family*
*in such a short and sacred span of time.*

## The Legendary Sai Quiz

*And then there is the Sai Quiz Prelims,
a delightful battlefield of half-remembered facts and full-hearted courage.*

*Here, fifty-year-olds transform into anxious teenagers, scribbling answers with board-exam intensity.*

*Then come the Sai Quiz Finals, where the tension is real but the laughter is louder.
Only in your presence, Daddy,
can devotion and comedy sit so comfortably together.*

## Songs That Carry Lifetimes

*On the night of Sai Bhajan,
as we sang the songs of my childhood
in Saipatham, songs of Baba, of Saipatham, of you,
songs written by Gurubandhus across generations,
voices young and old blending together,
something deep stirred in my heart.*

*Certain lines suddenly felt like truth itself.*

*Lines like, "Kadaladu daivame guruvaye naaku,"
and the rising chant of "Gurudeva, Gurudeva,"
held decades of longing inside a handful of words.*

*It is strange how a single line can hold a lifetime of feeling, how a simple melody can carry generations of love from one voice to another.*

*Perhaps that is why songs survive longer than memory.*

## Silence That Refused to Be Recorded

*As you know, we sit in silence for fifteen minutes every year, from 1:45 p.m. to 2:00 p.m., to honour the moment of your mahasamadhi at 1:51 p.m.*

*This year, something mysterious happened.*

*All eleven cameras in Sannidhanam and the Satsang Hall stopped working at around 1:45 p.m.*

*It felt as though that moment refused to be recorded,
as if it asked us to experience it rather than observe it.*

*Maybe some moments do not want a witness.*

*Maybe some moments want to belong only
to the heart.*

## The Bubble Out of Time

*Those fifteen minutes of silence felt like a deep bow to you; a bow of gratitude, reverence, and something beyond words.*

*For fifteen years now, we have gathered around you
at this exact moment, not crying and not clinging,
simply sitting in the quiet truth of what is.*

*Your loss was never an absence.*

*It was an overflowing presence.*

## Presence That Overflows

*Daddy, your physical absence has
never felt like emptiness.*

*It feels like presence overflowing.
In voices, in silence, in footsteps,
in the very air we move through,
you linger like a quiet fragrance.*

*Wherever we sit, wherever we walk,
wherever we gather, you feel near.*

## A Quiet Miracle in the Medical Camp

*This year, for the first time ever,
we had an ECG machine at our free medical camp.*

*It was not easy to bring it here;
so many permissions and so many requirements.
But somehow, it arrived.*

*One Gurubandhu took the free ECG test out of sheer curiosity, and the result showed a silent heart attack.*

*No pain and no symptoms, he had been working tirelessly in the kitchen since the day he arrived.*

*He received treatment immediately. A life continued because a simple test was offered in your name.*

*Sometimes grace arrives ever so quietly.*

## Pradakshinas: Our Circle of Belonging

*During the midnight pradakshinas around your samadhi,
I see faces I have known for years, faces I will know for decades more.*

*We will walk around you for as long as our legs allow.*

*And even beyond that, Daddy, we pray our hearts
will continue the circle around you.*

*Around you, everyone walks in the same rhythm.*

*No one is faster. No one is slower.*

*Just one movement. One namam.*

*One heartbeat circling you.*

## Questions That Arise in the Quiet

*Sometimes, in the most ordinary*
*and unexpected*
*moments, moments between moments,*
*in the small pauses of the day,*
*while inching forward in the*
*mandir queue or stepping out of*
*Dwarakamai into the light,*
*certain questions quietly*

*appear without warning.*

*What does it mean to be alive here, now?*
*What remains when everything else falls away?*
*What is the essence of this existence?*
*Something within asks in silence.*

*And silence answers with more silence.*
*And I wonder, Daddy,*
*will these answers ever*
*reveal themselves to me?*

## The Bamboo That Lightened Like Our Hearts

*The bamboo stems in the decorations,*
*dark green at the beginning of Aradhana,*
*slowly faded to a soft and pale green by the end.*

*Watching them change felt symbolic,*
*as though the heaviness*
*we carried into this week*
*had also lightened,*
*shade by shade, as the days passed.*

## As the Final Day Draws Near

*As the final day approaches,*
*the last night of namam,*
*the last satsang,*
*the last meal together,*
*everything starts to feel precious.*

*Every moment feels like*
*it wants to be held gently in the palm.*

## What Aradhana Really Is

*Aradhana, in the end, is this :*

*a family gathered in sound, reflection, devotion, and love.*

*A festival that you continue to shape even from the unseen.*

*A celebration where your presence is not remembered, it is felt. Aradhana is not an event anymore.*

*It is a pilgrimage, a journey home that we take each year to abide, to rejuvenate, to reflect, to reconnect, to recalibrate, and to remember what matters.*

*To remember you, not as someone from the past, but as the presence shaping our present.*

*Aradhana is the time when remembrance becomes a living flame and love becomes prayer.*

*To feed a stranger, to smile at a brother, to sing one line with feeling, these are offerings as sacred as placing the Arati at your feet.*

*Aradhana is where the heart remembers itself.*

*It is where we remember you as the presence living in all moments, not only the sacred ones.*

*Daddy, thank you for giving us a family, a home, a path, a rhythm to walk to, and a love that returns each year, deeper than before.*

*Daddy, when Aradhana ends, it feels as though time exhales.*

*The crowds thin. The lights dim. The namam softens.*

*And yet something inside us becomes clearer.*

*As we take our final steps around your samadhi and the last threads of namam drift into the night, I realise that Aradhana does not close.*

*It simply shifts from sound to silence, from the outer festival to the inner one.*

*For the true Aradhana continues in the way we live, the way we love, the way we remember you in the quiet choices of our ordinary days.*

*And so I leave this Aradhana the way I entered it, as your child, held by your love, guided by your light, and grateful beyond words for a life shaped by you.*

*With love, gratitude, and belonging,*

*Your daughter,*

***Sruti***

*(14వ పేజీ తరువాయి)*



ఇచ్ఛాశక్తిని తెలియజేస్తుంది. **అవని చూసిన అరుదైన మహాత్ములలో శ్రీబాబూజీ కోహినూర్ వంటి వారు.**

**శ్రీబాబూజీ సన్నిధానం – హరిత నిత్య ఆనందధామం :**

**అది ఏ సమయమైనా సరే! ఏ పద పల్లవులూ ఆ పరిపూర్ణుని దివ్య సన్నిధానంలో అనుభవమయ్యే అత్యంత శాంతిని వర్ణించలేవు.** అయితే మనసు తెరచాప నెత్తుకుని ఆనందసంద్రంలో ఆటుపోట్లు లేకుండా సాగిపోయే సమయం ఆరాధన. వారి చెంతన ఎలాగైనా ఒదిగిపోవాలని పుష్పాలు, మొక్కలు, లతలు తాపత్రయపడుతుంటాయి భక్తజనులతో పాటు. ఈసారి మేము ఏం తక్కువ చేసుకున్నామంటూ కొన్ని బుజ్జి బుజ్జి శరత్ ప్రేమపిచ్చుకలు సాయినాథునితోపాటు శరత్‌గురు సన్నిధానంలో కూడా వచ్చి చేరాయి, కనుల విందు చేసాయి. పుష్పాలను 'కోసి' వాడే అవసరాన్ని ఎంతగా కుదిరితే అంతగా తగ్గించుకుంటూ మా అమ్మగారిచ్చిన ప్రేరణతో ఒక్కొక్క అడుగు వేసుకుంటూ సంవత్సమంతా కొందరు గురుబంధువులు తల్లి మొక్క నుండి బిడ్డ మొక్కలుగా, ఎన్నో చిన్నారి మొక్కలను జత చేసుకుంటూ సుమారు రెండు వేల మొక్కలు  తయారు చేయగా సాయిపథ ప్రాంగణమంతా సద్గురు ప్రేమ సౌరభాలు వెదజల్లుతూ తాము తరిస్తూ, భక్తజనులను మురిపిస్తూ ఆనంద డోలికల ఓలలాడించాయి. కొన్ని పూల మొక్కలనైతే అవి సహజమైనవా, కృత్రిమమైనవా అన్న సందేహం కలిగి స్పృశించి చూసి అవి సాయి సాన్నిధ్యమంత సహజమైనవని తెలిసి మురిసారు గురుబంధువులు. సుమారు మూడువందల కేజీల పుష్పాలు, ప్రతి 48 గంటలకు ఎంతో జాగ్రత్తగా అణువణువునూ జాగ్రత్తగా గమనించి చేసే మొక్కల మార్పులు, సుమారు ఇరవై ప్రత్యేక మొక్కల జాతులు ఆ దివ్యధామాన్ని మరింత శోభాయమానం చేశాయి.

సన్నిధానంలో చక్కటి డెకరేషన్ వర్క్ చేసుకున్న ఒక గురుబంధువు భావాలు. "వెదురుకర్రలతో, అరటిఆకులతో, కొబ్బరిఆకుల గొడుగులతో సన్నిధానాన్ని చక్కగా అలంకరించుకోవాలన్న ప్రయత్నంలో ఆకుపచ్చ వర్ణంతో, నిలువుగా ఉండే వెదురు కర్రల కోసం బెంగళూరు, మైసూరు, నాందేడ్, అన్నీ వెదికినా చివరకు శిరిడీకి దగ్గర్లోనే అవసరమైన వెదురు లభించింది. మన ప్రయత్నాలన్నీ మనం చేస్తున్నా అనుగ్రహించేది నేనే (గురువుగారే) అన్నట్లు మన ఆసక్తి, అవసరం చూసి శిరిడీలోని కార్మికులే ఒక వెదురుతోటకు తీసుకొని వెళ్లారు. అది అటవీ ప్రాంతానికి చాలా దగ్గర. ఆ యజమాని మొదట నిరాకరించినా శ్రీసాయి కార్యక్రమమని తెలిసి ప్రేమగా అంగీకరించడమే కాక, తక్కువ



ధరకే మనకు వెదురు కర్రలనిచ్చారు. ఆ తోటకు అది తొలికాపు కావడం, అది శ్రీసాయి చరణార్పితం కావడం అతనికి ఎంతో సంతోషాన్నిచ్చింది. కలపంతా కోసుకున్నా ఆ అటవీ ప్రాంతంలో ఆలస్యం కావడంతో మాతో పాటు వచ్చిన కార్మికులు కూడా ఆ కలపను ట్రాక్టర్‌కు ఎక్కించి, తిరిగి రావడానికి కొంచెం భయపడ్డారు. అరణ్యమైనా సరే అనుగ్రహించేది ఆయన, రక్షించేది ఆయన అన్న ధైర్యంతో సాగిపోయాము. అవసరమైన వెదురు ఆ పరమ పావనుని ప్రాంగణం చేరింది. అనుభూతులతో పాటు సాహసకృత్య భావనను మాలో నింపారు గురుదేవులు".

కొబ్బరి ఆకులతో కళాకృతులను చేయడం కోసం 'బాలి'లో నేర్చుకున్న కళాకారుల నుంచి మన గురుబంధువు కొంతకాలం నేర్చుకొని, సహచర గురుబంధువులకు కూడా నేర్పి ఆ కళాకృతులను తయారు చేసారంటే ఇక వారి ప్రేమను మాటల్లో ఏమని చెప్పగలం? సుందరమైన ఆ ప్రేమ పూదోటలో కొన్ని చోట్ల పుట్టగొడుగు (Mushroom) గొడుగులుగా చేసిన ఆకృతులు నూతనత్వంతో పాటు సందేశాన్ని కూడా ఇచ్చాయి. అరటిఊచపై కన్పించే కొబ్బరిఆకుల గొడుగు 'గురువైతే' మనిషి దుర్గుణాల పొరలు ఒక్కొక్కటి వారి అనుగ్రహంతో తొలగించుకుంటూ వెళితే బంగారు కాంతులీనుతాడు, చివరకు తన అస్తిత్వమే లేక గురువే గొడుగవుతాడు, గురువుతో లయమవుతాడు.

ఆరాధన మహోత్సవ పర్వదినాన సుమారు వందమంది గురుబంధువులు శ్రమించి గురుదేవుల సన్నిధానాన్ని పచ్చని లోగిలిగా మార్చారు. సన్నిధానపు శోభను ఇనుమడించేలా ప్రేమపూర్వక 'బంతుల' ఛత్రం ఐదవ రోజుకు మనోకల్మషాలకు దూరమైన 'మల్లె'పందిరిగా మారి అమితమైన ఆనందాన్నిచ్చింది. అంతే కదా! **వారి సన్నిధానం ఎంతటి పాషాణ హృదయాలనైనా కరిగించే, దురితాలను హరించే చరమస్థానం. వినాలనే ఆసక్తి, పరవశించేంత ప్రేమ మనలో ఉండాలే కానీ వారి సన్నిధానంలో కొలువుతీరిన ప్రతి మొక్క, ప్రతి పువ్వు మాట్లాడిందంటే, ఎన్నో హొయలుపోతూ ఊసులాడుతూ ఊగిపోయాయంటే నమ్మశక్యంగా అనిపించదు. కానీ వారి ప్రేమకు వశమైన అణువణువు ఆనందంతో నర్తిస్తుంటే, మనం దర్శిస్తుంటే చాలు, అనుభూతి వాకిలిలో నిలబడిపోతే చాలు, ఆ సన్నిధి మధుర మౌనభాషణల పెన్నిధి. సన్నిధానాన్ని హరితవనంగా మార్చిన అమ్మకు, తోడ్పడ్డ బృందాలకు నమస్సులు.**

**అఖండ సాయినామం – అంతరంగంలో అంతులేని మౌనం:**

"నాహం వసామి వైకుంఠే, యోగినాం హృదయే నచ, మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద!" నేను వైకుంఠంలో గానీ, యోగుల హృదయాలలో గానీ ఉండను, నా భక్తులు ఎక్కడ



నన్ను కీర్తిస్తారో, ఎక్కడ నా గురించి మాట్లాడుకుంటుంటారో, అక్కడే నేనుంటాను అన్న 'హరి' వాక్కు 'గురు'సన్నిధిలో చర్వితచర్వణంగా దర్శనమిస్తుంది. 'సాయిబాబా.. సాయిబాబా' అంటూ అంతరంగపు లోతుల నుండి పిలిచే ఆ పిలుపుకు శ్రీసాయి గురుదేవులు సదా భక్తజనుల పాలించ అనుగ్రహ సింహాసనారూఢులై తమ చరణ స్పర్శను బిడ్డలకు ప్రసాదించడానికి కొలువు తీరి ఉంటారు. **ఆ అఖండ సాయినామ ప్రేమచినుకుల చప్పుళ్ళ మనోల్లాస జలపాతం, సదా శ్రవణానందమే అయినా సత్సంగ సమయంలో ఆ నామం మరింత ఒరవడిని సంతరించుకుని కొంచెం పులకింత, ఎంతో కొంత గగుర్పాటు కలిగిస్తుంది. అంతటి హోరెత్తే నామస్మరణలోనూ అంతరంగంలో అంతులేని మౌనం అనుభవమౌతుంది. శరత్ శక్తిక్షేత్రంలో, 'సాయి' అనే దివ్య అయస్కాంతంతో లయమైతే, మనోక్షయమై, ఇదిగో ఇప్పుడే అన్నట్లు అక్షయ ఆనంద సంద్రంలో మనమూ లయించిపోతామా అన్నట్లు సాగుతుంది ఆ నామస్మరణ. గురుదర్శన సమయం దగ్గరయ్యే కొద్దీ తన్ను తామరచి, ఆ చిన్మయరూపునితో ఒక్కటయ్యేందుకు, ఒక్క అడుగు వేయాలే కానీ మనోమందిరంలో కొలువైన సాయి – 'ఓయీ' అని పిలవక మానడు – సందేహమే లేదు, గురుని పిలుపు తథ్యం, గురుహరి చరణం చేరడం సత్యం. కేవలం ఇప్పటివరకు జరిగిన ఆరాధనోత్సవ సమయాలలోనే జరిగే సాయి నామస్మరణే సుమారు 75 కోట్లు ఉంటుందంటే ఇక ఈ రెండున్నర దశాబ్దాల కాలంలో సాయిపథ ప్రాంగణంలో జరుగుతున్న, ఆ దివ్యసన్నిధిలో జరిగిన శ్రీసాయిస్మరణలో సదా 'సద్గురు' సాయిసాన్నిధ్యం ఓతప్రోతంగా, అవిరామంగా, అమేయంగా అలరారడంలో సందేహమెక్కడిది. మన మనోవాకిళ్లు తెరుచుకుని ఉండాలే గానీ జన్మజన్మల చీకట్లు ఆ సన్నిధాన ప్రభావం వల్ల తొలగిపోవాల్సిందే, గురు అనుగ్రహ దీపాల వెలుగులలో తరతరాలు తమ జీవితాలను పండించుకోవాల్సిందే!** ఈ నామస్మరణ అనుభూతుల క్రమతకు – ప్రతి సాయి భక్తుడు తన ప్రేమను వ్యక్తం చేసుకునే అవకాశం ఉండే సమత తోడైతే! అదే సాయిపథం విశిష్టత – కొన్ని వారాల ముందు నుండి ఎవరైతే సాయిని ఆర్తిగా పిలుచుకోవాలని తపిస్తున్నారో వారు వారి పేరును వాలంటీర్లకు తెలియజేస్తే ఒక చక్కటి టైమ్‌స్లాట్‌లో అందరికీ ఆ దివ్యసన్నిధిలో సాయినామాన్ని ఆలపించే అవకాశం అందుతోంది. ఆ భవ్యసమయం కోసం మనసు ఎదురుచూస్తుంది – ఆ ఎదురు చూపులలో గురువుకై మది తపిస్తుంది. **సాయిపథంలో జరిగే సాయినామస్మరణలో పాల్గొనడానికి మరిన్ని జన్మలు కోరుకోవడంలో తప్పు లేదు. నామస్మరణ కో–ఆర్డినేషన్ టీమ్‌కు నమస్సులు. మనందరి ప్రేమ.**



## బిడ్డ కడుపు చల్లగా! – 'అమ్మ' చేతి చలవగా!

"శరీరం ఆద్యం ఖలు ధర్మ సాధనం" అన్నాడు కవి కాళిదాసు. సకలధర్మాలను సాధించుకోవడానికి దేహమే సాధనం. అందుకేనేమో అమ్మ బిడ్డల కడుపు చూస్తుంది. మా అమ్మ అనసూయమ్మ గారు బిడ్డలందరి శ్రేయస్సుకై గత సంవత్సర కాలంలో సుమారు ఇరవై సందర్భాలలో కొందరు గురుబంధువులను వివిధ రకాల ఆరోగ్యకర ఆహారాన్ని తయారు చేయడంలో సుశిక్షితులను చేసారు. వివిధ రకాల ఇడ్లీలు, కూరలు, కూటులు, పులిహోర రకాలు, కదంబం వంటి ప్రత్యేక వంటలు ఇలా ఎన్నో నేర్చుకున్నారు గురుబంధువులు. స్వతహాగా నలభీములు కాకపోయినా, 'అమ్మ' పర్యవేక్షణలో, అమ్మచేతి చలవతో, సేంద్రియ వ్యవసాయోత్పత్తులతో గురుబంధువులందరికీ సాయి ప్రసాదాన్ని పంచే శరత్ ప్రేమధీమంతులుగా తయారయ్యారు. స్వయం ప్రతిపత్తి వైపుగా సాయిపథం వేస్తున్న ఎన్నో అడుగులలో ఇది ఒకటి. ఈ ఆరాధనలో వంట నిపుణులు లేకుండా కేవలం గురుబంధువులే పూర్తి బాధ్యత తీసుకున్నారు.

ఆరాధనా మహోత్సవాలలో భాగంగా మనం తిన్న ప్రతీ పదార్థాన్ని ఎంచడంలో కానీ, తయారు చేయడంలో కానీ, ఎంతటి శ్రద్ధా భక్తులున్నాయో, ఎంత శోధన జరిగిందో మాటల్లో వ్యక్తం చేయలేము. కాలానికి అనుగుణంగా వచ్చే కాయగూరలు, మన ఆహారపు అలవాట్లు, అదే సమయంలో శిరిడీలో ఉండే సహజ చల్లదనం, అందరికీ ఆహారం చేయగల్గిన మేలు, ఆబాలగోపాలం, పెద్దలు, చిన్నలు అందరికీ మంచి జరిగేలా... ఇలా బహుముఖ దర్శనం చేసి బిడ్డలందరికీ 'గోరుముద్దలుగా' వడ్డించారు మా అమ్మగారు.

సర్వజీవ స్వరూపుడైన సాయికి నివేదించే ఈ క్రమంలో సంవత్సరం పొడుగునా ఆలోచనల ఆరాధన చేసుకుంటూనే ఉన్నారు కిచెన్ టీమ్. ఎన్నోరకాల ఆరోగ్యకర వంటలతోపాటు, జన్యుక్రమాన్ని మార్చని వరి అన్నంతోపాటు, రాత్రి పూట ఆరోగ్యకరమైన స్నాక్స్, ఎన్నో రకాల వేడి వేడి శంఖుపుష్పి టీలు, సుక్కు కాఫీలు... ఇలా ప్రతిదీ మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు సుమారు పదిహేను వేల భోజనాలు సాయిబంధువులకందించి అమ్మ పర్యవేక్షణలో అడుగులు వేసిన బృందానికి శతధా నమస్సులు. మరో విశేషమేమంటే ఈ ఆరాధనలో అరటి ఆకులలో తీసుకున్న అన్న(మ్మ) ప్రసాదం. విటమిన్లు, సెలీనియం, మెగ్నీషియం, కాల్షియం వంటి సహజావసర లోహాలు, పాలీఫినాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్స్ ఉండే అరటి ఆకులో మరెన్నో పోషకాలతో పాటు, అమ్మ, గురువుగారి ప్రేమ



కలిస్తే ఇక అది ఎంతటి మహాభాగ్యమో మీరే ఊహించుకోండి. ఇలా ఈ ఆరాధనోత్సవం – ఆరోగ్యోత్సవంగానూ రూపుదిద్దుకుంది.

ఆహారం కథ ఇంకా ముగియలేదండోయ్! హైదరాబాద్ సత్సంగ గురుబంధువులు సమిష్టిగా కృషిచేసి సేంద్రియ పద్ధతిలో తాము సాగు చేసిన పాలకూర, చుక్కకూర, మెంతి, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, పుదీనా, కొత్తిమీర, అల్లం, గురుదేవుల ఆరాధనకు అందించారు. ఎంతో చక్కటి ప్రణాళికతో, అమ్మ, శృతిపాపలిచ్చిన స్ఫూర్తితో ఎన్ని రోజులకు పంట చేతికొస్తుందన్న దృష్టితో వ్యవసాయదారుల్లానే ఆలోచించి అందరిలో స్ఫూర్తినింపారు హైదరాబాద్ సాయిబంధువులు. వారి పరిశ్రమకు, నియతికి మనందరి ప్రేమ. ఒంగోలు సాయిబాబా సెంట్రల్ స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సేంద్రియ పంటతో అందించిన గోంగూర పచ్చడి, హరితాచల సేంద్రియ ఉసిరికాయలతో ఒంగోలు గురుబంధువులు తయారు చేసిన ఉసిరి ఆవకాయ, గుంటూరు, కర్నూలు, పెనుమూరు, నాగభైరవపాలెం, ఏలూరు, కొత్తూరు గురుబంధువుల పచ్చళ్ళు, పొడులతో అందరి కడుపు నిండింది, సద్గురుప్రేమ పండింది. విశాఖ, తూర్పుగోదావరి గురుబంధువులు తమ ఇంటి తోటల్లో పండించిన శంఖుపుష్పి పూలను తీసుకువచ్చారు. మేము సైతం అంటూ డల్లాస్ (USA) గురుబంధువులు వాళ్ళ ఇళ్ళలో పండించిన గోంగూర, దోసకాయ, చిక్కుడు పచ్చళ్ళతో, న్యూజెర్సీ మరియు రాజమండ్రి గురుబంధువులు డ్రైఫ్రూట్ లడ్డూలు, మిక్చర్‌తో, హైదరాబాద్ గురుబంధువులు లడ్లతో ఆరాధనను సంబరంగానూ మార్చారు. ఒక చక్కటి ఫలితాల ప్రోగ్రెస్ కార్డుతో తల్లిదండ్రులను చేరిన బిడ్డల ముఖాలు ఎలా వెలుగుతాయో ఊహించుకోండి, అవే ముఖాలు ఇక్కడా! తండ్రి శ్రీబాబూజీ, తల్లి మా అమ్మ అనసూయమ్మగారు. అయిపోలేదండోయ్! ఆరువందల కేజీల కూరగాయలను అందరితో కలసి పదకొండు డిగ్రీల చలిలో అరవై ఏళ్ళ పెద్దావిడ నాలుగు గంటలు అవిశ్రాంతంగా తరిగాక ఒక గురుబంధువు అడిగాడు, “మీకు ఇంత ఇబ్బంది అవసరమా అండీ” అని. “గురువుగారు మనల్ని శహభాష్ అనాలంతే” అన్నారట ఆ పెద్దావిడ. శరత్‌ప్రేమకు దాసులయ్యారు, అమ్మ, శృతిపాపల వాత్సల్యంలో తడిసి ముద్దయ్యారు గురుబంధువులు. కూరగాయలను శుభ్రం చేయడం నుండి వందల కేజీలు వంటగదికి చేరడానికి అహరహం శ్రమించిన చిన్నా పెద్దలకు మనందరి ప్రేమ.



## సత్సంకల్పం – సద్గురు ఆశీర్వాదం:

సాధకుడెన్నడూ సమస్యలకు వెరవడు. అందునా అది శ్రీబాబూజీ బిడ్డలైతే! ఇక చెప్పేదేముంది. ఉన్న పరిస్థితులలో అన్నప్రసాదాన్ని పర్వదినాలలో ఆర్గానిక్ లంచ్ బాక్సులలో ఇస్తూ వెళుతున్నారు సాయిపథం టీమ్. సాయిపథం తోటకు ఎదురుగా ఉన్న ప్రాంగణంలో మనకు అన్నప్రసాద వినియోగానికి అవకాశం ఇస్తారా అన్న 'అమ్మ' ఆలోచనకు ఆ యాజమాన్యం ముదావహంగా ముందుకొచ్చారు. ఎంతో సమగ్రంగా మన అవసరాలన్నీ చెప్పాక సాయిపథం రోడ్డు వైపు గేటు పెట్టుకోవడానికి అంగీకరించడంతో మన కిచెన్ నుండి పదార్థాలను తెచ్చుకోవడంలో ఇబ్బంది లేకుండా అయ్యింది.

ఎవరూ చెప్పకుండానే బాబా పంపిన పర్యవేక్షక సివిల్ ఇంజనీర్ గురుబంధువు విజయదశమి ముందు శిరిడీ వచ్చారు. ఇలాంటివే శ్రీవారి అనుగ్రహ రాజముద్రలు. ప్రత్యేక బృందాన్ని పర్యవేక్షిస్తూ శృతి పాప ప్రతి చిన్న విషయాన్ని–పదార్థాలతో నిండిన ట్రాలీ దిగుతుంటే అవి ఒలికిపోకుండా ఎంత వాలు ఉండాలనే విషయం నుండి, పెద్దవాళ్ళు మెట్లు దిగే చోట ఉండే సపోర్ట్ వరకు, త్రాగే నీటి నుంచి, చేతులు శుభ్రం చేసుకునే కుళాయిల వరకు పళ్ళాలను, పాత్రలను శుభ్రం చేసుకునే ప్రాంగణంలో పరిశుభ్రతతో పాటు ఎవ్వరూ జారి పడకుండా జాగ్రత్తగా ఉండేందుకు, శుభ్రం చేసాక వ్యర్థాలను జాగ్రత్తగా తీయడం నుండి, ఇంకుడుగుంత ఏర్పాటు వరకు ప్రతి విషయాన్ని అధ్యయనం, సవరణలు, ఆచరణల రూపుకు తెచ్చి సమగ్ర స్వరూపానికి తీసుకురావడంలో శ్రమించిన చి॥సాయినాథుని శృతికి, సహకరించిన బృందానికి మనందరి ప్రేమాశీస్సులు. విజయదశమి ముందు జరిగిన నామస్మరణతో ప్రారంభమైన ఈ ప్రసాద వినియోగ వేదిక అమ్మ, శృతిపాపల చేతుల మీదుగా జరిగిన వడ్డనతో నాడు అక్కడ ఉన్న గురుబంధువులందరి మనసు, కడుపు నిండింది. వంటశాల నుండి ఎంతో జాగ్రత్తగా ప్రసాద వినియోగ ప్రాంగణానికి ఆహారాన్ని తీసుకురావడం నుండి పదార్థాలు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తగా వడ్డించి, ఎంతో బాధ్యతగా గురుబంధువుల చేతుల నుండి ప్లేట్లను తీసుకొని, అత్యంత శ్రద్ధతో పరిశుభ్రం చేసిన ఎందరో గురుబంధువులు, మంచినీటికి లోటు రాకుండా చూసుకుంటూ, చేతులు కడుక్కొనే కుళాయిల వద్ద ఎట్టి మలినం చేరకుండా కష్టించిన ప్రతీ గురుబంధువుకు సప్రేమ నమస్సులు. **కొసమెరుపు ఏమిటంటే మితంగా తినమని సాయి చెప్పినా సద్గురు ప్రేమామృత ప్రసాదాన్ని ఆస్వాదించే క్రమంలో భుక్తాయాసంతో అక్కడే కూర్చుండి పోయేంతగా పదార్థాలు రుచిగా ఉండడం కొంచెం ఇబ్బందే!**

**'ఆనందమే' ఆరోగ్యం:**



విద్య, వైద్యం ప్రాథమిక సామాజిక అవసరాలు. తరాలని తీర్చిదిద్దే క్రమంలో సాయిబాబా సెంట్రల్ స్కూల్ తన వంతు బాధ్యతను ఎంతో ఉన్నతంగా నెరవేరుస్తుంటే, శ్రీబాబూజీ గూటి పిచ్చుకలైన కొందరు హోమియో వైద్యుల పర్యవేక్షణలో ప్రారంభమైన సాయిపథ ఆరోగ్య శిబిరాలు దినదిన ప్రవర్ధమానమై కొన్ని ముఖ్యమైన రక్త పరీక్షలు, అవసరమైన, అవకాశం మేర మందులు కూడా గురుబంధువులకు అందిస్తున్నాయి పర్వదినాల్లో. గురుదేవుల అనుగ్రహంతో ఈ ఆరాధనలో మరో అడుగు ముందుకు పడింది. మహిళల్లో రక్తహీనత చాప క్రింద నీరులా ఎందరి ఆరోగ్యాలనో పాడు చేస్తోంది. ఈ వసంతం ప్రత్యేకంగా హీమోగ్లోబిన్ పరీక్షను నిర్వహించడం, మరో గొప్ప అడుగు. ఇ.సి.జి. పరీక్షను కూడా మన శిబిరంలో ఏర్పాటు చేసుకోవడం, ఇందుకోసం అనుమతులు, అవసరమయ్యే ఏర్పాట్లు జరిగాయి. విశాఖలో ఉంటున్న విజయవాడ గురుబంధువు, స్వతహాగా చక్కటి దృఢత్వం కలిగిన మనిషి, నదిపాయలలో ఒక ఒడ్డు నుండి మరో ఒడ్డుకు ఈత కొట్టగల పటుత్వం అతనిది. మన కిచెన్ టీమ్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇ.సి.జి. పరీక్ష అందుబాటులో ఉండటం–మరో గురుబంధువు ప్రోద్బలంతో నవ్వుతూ వెళ్ళి పరీక్ష చేయించుకున్నారు. గమనిస్తే హృదయ సంబంధంగా పెద్ద ఇబ్బంది ఉన్నట్లు అర్థమైంది. అప్పటి వరకు అతనికి ఇబ్బంది ఉన్నట్లు తెలియదు. ఈరోజు గురుదేవుల అనుగ్రహంతో ప్రఖ్యాత వైద్యసంస్థలో అవసరమైన వైద్యం చేయించుకుంటున్నారు. అతడి ఒక్కడి కోసమే ఇ.సి.జి. పరీక్షా నిర్వహణా వ్యవస్థ మొత్తం ఏర్పాటయ్యిందా? గురుదేవా! ఎలా అర్థం చేసుకోగలం మీ లీల? తలెత్తే ఆలోచనలలోనూ మీరే, దుస్తర కార్యాల నిర్వహణా విధాతలూ మీరే! నమోనమః గురుదేవా! చాలామంది గురుబంధువులు ఉత్సాహంతో స్వచ్ఛందంగా చేసిన రక్తదానం గురుదేవుల పట్ల మనందరి ప్రేమకు తార్కాణం. కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య జీవనానికి చక్కటి మార్గాన్ని, సమస్యలు వాటికి పరిష్కారాలను మన సాయిపథం వైద్యులు దృశ్య, శ్రవణ మాధ్యమాల ప్రసంగాల ద్వారా నిర్వహించడం, ఆ ప్రసంగాలు మన శ్రీబాబూజీ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉండటం ఎందరికో మేలు చేస్తోంది, ఆ స్ఫూర్తి ఈ ఆరాధనలోనూ కొనసాగింది.

తమ తమ తీరికలేని వైద్యవృత్తి నుండి దూరంగా సాయిపథగాములకు, జన సామాన్యానికి మన వైద్యబృందం చేస్తున్న సేవ, వారికి శ్రీబాబూజీ పట్ల ఉన్న అనన్య ప్రేమ మాత్రమే అయినా మనందరం వారిని చూసి గర్వించవలసిన విషయమే. చక్కటి నిర్వహణ చేస్తున్న వైద్య శిబిర సహకార బృందం



శ్రమను మాటల్లో చెప్పలేము. పిన్నలు, పెద్దలు ఎంతో ఓర్పుగా, ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఈ శిబిరాలను నిర్వహించడం గురువుగారు మనందరిలో నింపిన క్రమశిక్షణా గుణానికి నిలువుటద్దం. వైద్య బృందానికి, సహకారం అందిస్తున్న అందరికీ మనందరి ఎనలేని ప్రేమ. **సాయంత్రమయ్యేసరికి అదే ఆరోగ్య శిబిరం – చిన్నారుల ముచ్చట్లు, ఆటపాటలతో వారిదే అయిన ఆనందపు ప్రపంచ రంగస్థలంగా మారిపోతుంది. ప్రాంగణంలోని చిన్నారులు కూడా గుర్తు చేస్తుంటారు మనకు 'ఆనందమే ఆరోగ్యమని'.**

**కావు కావని ఛాయాచిత్రాలు – చరిత్రకవే ఆనవాళ్ళు:**

కొన్ని వసంతాల క్రితం వరకు ఇద్దరు ముగ్గురు గురుబంధువులకు పరిమితమైన మన సాయిపథ ఫోటోగ్రఫీ బృందం యువబంధువులతో పచ్చతోరణంగా మారింది. 'ఆనందమే' సద్గురు సృష్టి – దానిని లెన్సు కళ్ళతో చూసి సరైన సమయంలో డిజిటల్ కాన్వాసుపై నిక్షిప్తం చేయడం తరతరాల అవసరం. గురుదేవుల మహాసమాధి సమయంలో పదిహేను నిమిషాల సంపూర్ణ మౌనం పాటిస్తూ వస్తున్నాం ప్రతీ ఆరాధనలో. కొన్ని సందర్భాలు పూర్తిగా అనుభూతి చెందాల్సినవే కాని, నిక్షిప్తం చేసుకోవాల్సినవి కావేమో! మన ఊహలకందకుండా ఆ సంపూర్ణమౌనం సమయంలో ఒక్క అప్రాధాన్య కెమెరా తప్ప అన్ని కెమెరాలు ఆ సమయాన్ని లైవ్ మరియు రికార్డింగ్ చేయలేకపోయాయి. రికార్డుల 'గతం' కంటే ఆ అమృత సమయాన్ని 'హృదయగతం' చేసుకొమ్మన్న సూచనేమో గురుదేవుల నుండి. గురుబంధువుల సహజ ఒరవడికి అడ్డురాకుండా బాబా, గురుదేవులు, నివేదనా, ఆరతి కార్యక్రమాలను మన కనుల కాన్వాసు మిస్ అయినా కెమెరా కాన్వాసు మన కోసం బంధించి మనం మరల మరల ఆ స్మృతులలో తేలియాడడానికి, ఛాయాచిత్రాలు, దృశ్యమాలికల సమాహారాలే పట్టుకొమ్మలు. మన కోసం కొన్ని వందల నేపథ్య సంగీతాలను ఆలకించి వాటిలో కొన్ని ఏర్చికూర్చి ప్రతిరోజూ ముగింపుగా మనకు దృశ్యమాలికగా అందించడం ఈ ఆరాధనోత్సవ విశేషం. ఆ నేపథ్య సంగీతాల్లాగే మన ఛాయాచిత్ర బృందం జీవితాలు కూడా ఆనంద శిఖరాలను తాకాలని, మనందరికి మరువలేని ప్రేమచిత్రాలను అందిస్తుండాలని, ఆ బృందానికి మనందరి ప్రేమ.

**ఒక వాగ్దానం – ఒక పరిష్కారం– ఒక చమక్కు – ఒక చురుక్కు :**

**శ్రీబాబూజీ సత్సంగభాషణాలు మానవ సమగ్ర జీవిత సోపానాలు, నిత్యజీవిత కరదీపికలు.** ప్రతిరోజూ ఎవరికి వారికే అయిన, స్పష్టమైన సందేశం గురువుగారి సత్సంగభాషణాల ద్వారా అందుతుంది ఆరాధనా మహోత్సవ పర్వదినాల్లో. అదెలా సాధ్యం అని అడగకండి – అది



అంతే! అహంతో మండే వాడి నెత్తిన చల్లని నీళ్ళు పోసినా, దాసోహమన్న వాడికి సాయిసద్గురు అభయం అందినా, కులం కోసం కుళ్ళిపోయే వాడికి జాడ్యం వదిలించుకొమ్మని చెప్పినా, తంతులకు వంత పాడకండిరా అని చురుక్కు వేసినా అది ఆనాటి అవసరం – ఆనాడే మనిషి సమస్యకు పరిష్కారం. వివిధ ప్రాంతాలలో, వివిధ సమయాలలో భక్తులకు ప్రేమతో వారు అనుగ్రహించిన భాషణాలకు సాయిపథం సాంకేతిక బృందం ఎంతో శ్రద్ధాభక్తులతో రోజురోజుకూ నూతనంగా అందుబాటులోనికి వస్తున్న టెక్నాలజీను ఉపయోగించుకొని ఇంకా ఇంకా శ్రవణానందంగా మారుస్తుంటే, గురుదేవుల ఆనందస్వరూపానికి ఎంతో చక్కటి బ్యాక్‌గ్రౌండ్స్‌ను జతచేసి వీడియోలుగా మనకందిస్తున్న అక్కా తమ్ముళ్ళకు, అన్నాచెల్లెళ్ళకు మనందరి ప్రేమ, వాత్సల్యం.

**ప్రతీ ప్రాంగణం.. పచ్చ తోరణం..**

సాయిపథం ప్రాంగణం నుండి మొదలయ్యే శుభ్రతా నిర్వహణ, ప్రతీ అణువులోనూ ఆరాధనా పర్వదినాల చివర వరకు ఎక్కడా అపరిశుభ్రతకు చోటు లేకుండా చూసుకున్నారు గురుబంధువులు. **పూజ్య గురుదేవులు గురుచరణ్ నుండి సాయిపథం ప్రాంగణానికి వచ్చి వేదికను చేరే మార్గమయితే మరోసారి వారి రాకకై ఎదురుచూసింది. తప్పక ఆ మహితాత్ముడు మనందరి కోసం ధవళకాంతులీనుతూ వచ్చే ఉంటారు, మనందరికీ దీవెనలిచ్చే ఉంటారు.** శారీరకంగా అంతగా శ్రమించని ఎందరో గురుబంధువులకు కూడా శిరిడీ నేల, గురుసన్నిధి ప్రభావం, సాయిచరణతీర్థ ప్రసాదం ఎక్కడ లేని శక్తినిచ్చి కార్యోన్ముఖులను చేస్తుంది. ప్రతీ ప్రాంగణాన్ని అద్దంలా ఉంచేందుకు అహరహం శ్రమించిన గురుబంధువులకు, చివరకు టాయిలెట్స్‌ను కూడా ఎక్కడా ఒక చిన్న ఇబ్బంది లేకుండా సహజవనరుల ఉపయోగంతో అన్ని వేళలా పరిశుభ్రంగా ఉండేలా చూసిన ప్రతీ గురుబంధువుకు మనందరి ప్రేమతో పాటు నమస్సులు..

**సుజ్ఞాన లాస్యం.. సేంద్రియ సస్యం..**

**జిజ్ఞాసా ప్రక్షిప్తమైన సాహితీ భాండాగారాలు – సాయిపథం ప్రచురణలు.** శ్రీబాబూజీ సాహితీ వనంలో విరబూసిన శాశ్వతానంద సుమాలతో పాటు మరెన్నో రచనా సౌరభాలు జతకూడి, ఆ ఆనందస్వరూపుల నిత్య సాన్నిధ్యాన్ని ప్రసాదించే వారి సజీవ చిత్రాలు కూడా పబ్లికేషన్ స్టాల్‌లో పొంది తరిస్తారు సాయిభక్తులు. సాయిపథం స్వయంప్రతిపత్తి అడుగులలో మరో చిరుదీపం హరితాచల సేంద్రియ ఉత్పత్తులు. **నిత్య జీవిత వ్యవహారానికి సుజ్ఞానమెంత అవసరమో – ఆరోగ్యకర జీవనానికి**



**పురుగుమందుల అవశేషాలు లేని ఆహారము అంతే అవసరం. ఆ లోటును సాయిపథం సమూహాలు పరిష్కరించుకోవాలని ఆశిద్దాం.** నిర్ణీత సమయాలలో భక్తుల సౌలభ్యం కోసం మనకు మనం నిర్వహించుకొనే స్టాల్‌లో ఎంతో నిబద్ధతతో, నియతితో పాలుపంచుకొని గురుస్మరణలో పునీతమయ్యారు, అవుతున్నారు పిన్నలు, పెద్దలు. అత్తరు అంగడిలో కాసేపు కూర్చొన్నా ఆ సౌరభం మనకంటినట్లు – ఆ సద్గురుచంద్రుల సుజ్ఞాన అనుగ్రహ సౌరభంలో సదా తలమునకలవ్వాలని పబ్లికేషన్స్ బృందానికి, హరితాచల ఆర్గానిక్స్‌కు అభినందనలు, ప్రేమ.

**సాయిపథం క్విజ్ – సుజ్ఞాన సంబరాల విజ్** (Whizz) :

**సాయిపథగాముల జీవితాలు ఎప్పుడూ నిర్లిప్తంగా ఉండవు, ఉండబోవు.** అన్వేషణా, ఆసక్తి, ఉత్సాహం కలగలిసిన సాయిపథం క్విజ్ కార్యక్రమం రోజురోజుకూ నూత్న పుంతలు తొక్కుతూనే ఉంది, ఉంటుంది. సద్గురు పదాలు వింటే చాలు – పిచ్చుక కాలికి దారాల్లా వాటి మూలాలను పట్టేస్తారు మన సాయిపథగాముల్లో కొందరు. నిత్య విద్యార్థి రోజురోజుకూ తన వయస్సును వెనకకు తీసుకువెళతాడు. ఇలా ఎందరో గురుబంధువులు ఎప్పటికీ యువకిశోరాలే. **నిండైన ఆనందంతో, విరబూసిన సంతోషాలతో, విప్పారిన సాయి శరత్‌భక్తుల ముఖారవిందాలను చూడాలని ఉందా! తప్పకుండా సాయిపథం క్విజ్‌లో పాల్గొనాల్సిందే!** కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ప్రిపేరయ్యే శరత్ ప్రేమికులకు, ఉత్సాహంతో పాటు ఉద్వేగాన్ని క్రియేట్ చేసే ప్రశ్నావళిని రూపొందించే క్విజ్ మాస్టర్లకు మనందరి ప్రేమ, నమస్సులు.

**సంగీతం.. సాహిత్యం.. సద్గురువు.. :**

"ఆలోచనామృతము సాహిత్యము.. సహిత హిత సత్యము.. శారదా స్తన్యము" అంటారు సిరివెన్నెల. గురువు అనుగ్రహ క్షీరాన్ని – తల్లిగా అందిస్తే ప్రతీ ఆలోచనా కృతజ్ఞతాక్షరంగా రూపుదిద్దుకుంటుంది. ఆ ఆనందస్వరూపులైన సాయిశరత్ గురుదేవుల పట్ల ఉన్న ప్రేమను వ్యక్తం చేసుకునే క్రమంలో కవనానికి నాదం తోడై ప్రేమ పద సౌరభాల అర్పణగా 'శరత్‌సాయి నాదార్పణం' రూపుదిద్దుకుంది. గురుబంధువుల కలానికి ప్రఖ్యాత సంగీత, గాయక బృందం గళాలు తోడై, 'సప్తవర్ణ శోభితం'గా, ఏడు గీతాలతో సాయిపథం మ్యూజిక్ తనదే అయిన సంగీత, సాహిత్య సుమాలతో సద్గురు పదార్చనను చేసుకుంది. ప్రతీ పాటకు చక్కటి కూర్పుతో, తెర వెనుక జరిగిన ప్రయత్నాల వీడియోలతో (BGM), టెక్నాలజీని అందిపుచ్చుకున్న నేర్పుతో, బాబా, గురుదేవుల దశ్యమాలికల శోభతో శరత్‌ప్రేమ స్మృతులలో ఓలలాడారు గురుబంధువులు. శరత్‌గురు పదాలకు సాగే ఈ 'చరణా'ర్చన – ఆ బృందం జీవితాలలో నిత్యార్చనగా మారాలని ఆకాంక్షిస్తూ మనందరి ప్రేమ.



**సాయిబాలలు - శరత్ నెలవంకలు:**

"మా పిల్లలు సాయిపథంలో పయనించాలంటే ఏం చేయాలి గురువుగారు?" అంటే మీరు సాయిమార్గంలో సాగుతుంటే వాళ్ళు సహజంగానే బాబా మార్గంలో ఉంటారు అన్న గురుదేవుల వాక్కుకు ఆశీర్వాదమా అన్నట్లు ఎందరో సాయిపథం చిన్నారులు దేశ, విదేశాల నుండి రికార్డు చేసి పంపిన సాంస్కృతిక కార్యక్రమాలకు-మన డిజైన్ టీమ్ సాంకేతికతను జోడించి గొప్ప సొబగులద్దారు. "ఎంతో ఆర్తితో ఇద్దరు చిన్నారులు ఒక చక్కటి పాటకు నృత్యం చేశారు. అయితే వారు ధరించిన దుస్తుల వెనుక ఉన్న బ్యాక్‌గ్రౌండ్, వేసుకున్న దుస్తులు ఒకటే రంగు అవడంతో ఆ చిన్నారుల కష్టం, తల్లిదండ్రుల శ్రమ అంతా నిష్ఫలం అవ్వాల్సింది - అయితే గురుదేవులు ఆ పిల్లల్ని నిరాశ పరుస్తారా? ఒక సాఫ్ట్‌వేర్‌లో ఉన్న బీటా వెర్షన్ ఆ పెద్ద సమస్యను సులభంగా పరిష్కరించి మనం చూసిన అన్ని కార్యక్రమాల్లో ఒక గుర్తుండిపోయే అంశంగా మిగిలింది". ఏ సమయానికి, ఎవరికి ఏది అవసరమో, ఏది ఎక్కడ, ఎవరికి, ఎలా అందించాలో దానిని అందించే సద్గురుమాయి శ్రీబాబూజీ. మరో గొప్ప విషయం శ్రీసాయిచరిత్ర, వైజ్ఞానిక అంశాలతో పాటు ఈసారి మా పిల్లలు నియమంగా మహాభారతం అధ్యయనం చేసి శ్రీకృష్ణ, భీష్మ, అర్జున, ధర్మరాజు, కర్ణుల వంటి చారిత్రక పురుషుల గురించి పంచుకున్నారు సాయికిడ్స్ మ్యాగజైన్‌లో. సాంస్కృతిక కార్యక్రమాలకి శ్రమించిన, మ్యాగజైన్ కోసం ఆలోచించిన, ప్రతి అక్షరాన్ని చక్కగా పొదిగిన తల్లిదండ్రులతో పాటు ఈ అంతర్జాల సాయికిడ్స్ మ్యాగజైన్‌ను సుందర శోభాయమానంగా తీర్చిదిద్దిన డిజైన్ బృందానికి మనందరి ప్రేమతో పాటు జయహో - సాయిశరత్ బాలలు..

**సాయి ప్రేమ ఋషికి.. సభక్తి పూర్వక సమిష్టి కృషి సమర్పణ:**

ఆరాధనా మహోత్సవ పర్వదినాల ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లు మనసులో అవిశ్రాంతంగా, ఆచరణలో ఎన్నో రోజులుగా, ఆనందానుభూతుల ఆస్వాదనలో సుమారు పక్షం రోజులుగా సాగుతుంది. కానీ వీటన్నిటి వెనుక ఎన్నో కనిపించని సమిష్టి బృందాల సమన్వయం, ఆచరణ, బాధ్యత, నియతి, అనురాగం ఉంటుంది. సాంకేతిక బృందాలైతే దేశ విదేశాలలో ఉంటూ వివిధ టైమ్ జోన్‌లలో ఉండి కూడా శ్రీవారి పట్ల వారికి ఉన్న ప్రేమను వ్యక్తం చేసుకుంటుంటారు వారి మేధోపుష్పాలతో. అంతర్జాలంలో అందరికీ సాయిపథం కార్యక్రమాలు అందుబాటులో ఉంచడం గురుదేవులు మన యువ గురుబంధువులను ఉత్తేజంతో నింపిన క్రమమే. ఆరాధనలో భాగంగా మనం చూసే ప్రతీ కార్యక్రమం వెనుక కనబడని ఎన్నో సమన్వయ బృందాలు (Co-ordination teams) అవిశ్రాంతంగా పనిచేస్తుంటాయి. ఈ అనుగ్రహ పండుగలో, ఆనందస్వరూపుని బ్రహ్మోత్సవంలో ఎన్నో సార్లు



సమస్యలూ ఎదురవుతుంటాయి. కానీ మన గురుబంధువు పంచుకున్నట్లు "ఏ ప్రశ్నకైనా ప్రేమే పరిష్కారం.. సమస్య ఏదైనా సన్నిధే సమాధానం". అవని ఉన్నంత వరకు గురుదేవుల ఆరాధనా మహోత్సవాలు ఇనుమడించిన శోభతో, ఎన్నోరెట్ల ఉత్సాహంతో జరగాలని సాయినాథుని ప్రార్థిస్తూ మన సమన్వయ బృందాలకు, సాంకేతిక విభాగ బృందానికి, మనందరి ప్రేమ, అంతులేని అభిమానం.

**ఎన్ని జన్మల బంధమిది - అంతులేని అనురాగమిది:**

ఆరాధనోత్సవ విశేషాలకై నిజానికి ఒక పూర్తి సంచికను కేటాయించుకుంటే ఒక ఆవగింజంత ఆత్మతృప్తి కలుగుతుందేమో! కానీ ఇంతటి సంబరంలోనూ, మన చుట్టూ ఉండే పరిసరాల సమ్మర్థంలోనూ ఏదో ఒక అఖండమైన మౌనం, ఆత్మసంతృప్తి, చెప్పలేని ఆనందానుభూతి. సద్గురుసన్నిధిలో మనతో మాట్లాడే పూలు, భావాలెన్నో పంచుకునే మొక్కలు, హర్షాతిరేకాలను పంచుకునే పిచ్చుకలు, గుండె లోతుల్లో ప్రతిధ్వనించే సాయినామ సంకీర్తనలు, శరత్కాల చల్లదనంలో మా అమ్మ, పాప చేతుల మీదుగా సాగే నివేదనలు, ఆరతులు, కల్మషమెరుగని చిన్నారుల చిరునవ్వులు, దశాబ్దాల తరబడి గురువుగారికి అంకితమై తమ ముదిమి వయసులోనూ, జీవిత చరమాంకానికి చేరువలోనూ ఇంకా ఇంకా శ్రీవారికి ప్రణతులర్పించాలని సాగే ప్రయత్నంలోనూ, కడుపులోని ఆత్మారామునికి - గురురాముని ప్రసాదం దొరికే తృప్తిలోనూ, మమ్మల్ని పిల్లలుగా చూసి - గురువుగారు, అమ్మగార్ల చేత మొదటి ముద్దలు తిని ఎదిగిన మా పిల్లల్ని చూసి కళ్ళతోనే ఆనందించే పెద్దల ప్రియమార పలకరింపుల్లోనూ, సోదర గురుబంధువులు గురువుగారితో తమ ప్రత్యక్షానుభూతులను పంచుకుని ఆర్ద్రంగా మారే గొంతుకల్లోనూ, సుఖ, సంతోషాలు, బాధలు, బరువులు అన్నింటికీ వారే యజమానిగా తలచి ప్రార్థించే పెదవుల్లోనూ, శ్రీబాబూజీ చరణాల చెంత చేరడానికై చేసే ప్రయత్నంలో ఎన్నో లక్షణాలను వదులుకున్న పరివర్తనలోనూ, అనుక్షణం అనుభూతవుతూనే ఉంటుంది ఆరాధన. మనలో వచ్చే ప్రతి మంచి మార్పుతోనూ జీవితమే మారిపోతుంది సద్గురు అనుగ్రహ మహోత్సవంగా. వ్యక్తులు, వ్యవస్థలు కాకుండా ఆశయాలు, ఆదర్శాలు మనలను శ్రీసాయి మార్గంలో నడిపించాలన్న శ్రీబాబూజీ అభిమతమే - మన మతమైననాడు మనం సూటిగా సద్గురుపథంలో నడిచినట్లే. సమగ్రంగా ఆరాధనా మహోత్సవాల అనుభూతులను పంచుకోలేనందుకు క్షమించమని వేడుకుంటూ, ఆ ఆనంద అలల ఆరాధనకై మరోసారి ఎదురుచూస్తూ.....

**- మాగంటి వెంకటేశ్వరరావు, వైజాగ్**



## మనం బాబాను ఏదైనా అడిగేటప్పుడు ఎలా అడగాలి?

**గురువుగారు :** మనం అడిగేది మనం అడుగుతుంటాం, దానికేమీ లేదు. అడగకూడదని ఆయనేమీ చెప్పలేదుగా! మనం ఎప్పుడడిగితే అప్పుడు, మనకు కావలసింది మనం అడుగుతాము, తప్పేమీ లేదు. మనం అడిగేదానికి మనకు క్లారిటీ ఉండాలి. బాబాకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం లేదు. తీర్చడంలో కొంతమందికి క్లారిటీ ఇస్తారు, తీర్చకపోవడంలో కొంతమందికి క్లారిటీ ఇస్తారు. ఆయన ఇచ్చేటువంటి క్లారిటీ రకరకాలుగా ఉంటుంది. కాబట్టి ఇవన్నీ మనకొద్దు. ఆయన ఎట్లా చేస్తారు. ఆయన పంథాలేమిటి, మనకొద్దు. మనకేం కావాలి? మనం ఎలా అడుగుతున్నాం? అంతే. దాన్ని తీర్చడంలోనే నీకు ఒక క్లారిటీ ఇస్తారు. తీర్చకపోవడంలో కూడా ఆయన క్లారిటీ ఇస్తున్నారు. అది రిసీవ్ చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి. మనమేం చేస్తామంటే తీర్చినప్పుడూ క్లారిటీ కోసం ప్రయత్నం చెయ్యము, తీర్చనప్పుడూ క్లారిటీ కోసం ప్రయత్నం చెయ్యము. తీర్చినప్పుడు, ఎందుకు తీర్చారు? ఎలా తీర్చారు? తీర్చినందువల్ల నేనేం చెయ్యాలి? అని ఆలోచించి క్లారిటీ తెచ్చుకోవాలి. తీర్చకపోయినప్పుడు, ఎందుకు తీర్చడం లేదు? ఇన్ని తీర్చినవారు అదొక్కటి మాత్రం ఎందుకు తీర్చడం లేదు నాకు? అదేమన్నా ఆయనకేమన్నా కష్టమా? ఏదో ఉంది. ఏమిటది? నేనేమన్నా నేర్చుకోవలసింది ఉందా? నేనేమన్నా చక్కదిద్దుకోవలసిందేమన్నా ఉందా? లేకపోతే అసలు నాకిది మంచిది కాదా? ఏంటి? అనేటువంటి క్లారిటీ తర్వాత నీకే వస్తుంది. మనలో సరైనటువంటి నీడ్ ఉంటే, అదే అడగడం. సరైన అడగడం. ఆ నీడ్స్‌కి, సరైనటువంటి రిక్వైర్మెంట్స్‌కి, మన అవగాహనకు అనుగుణంగా ఉండే కోరికలు అడగడం, సరిగ్గా అడగడం లెక్క, అవి తీరుతాయి. ఇవి లేనప్పుడు అవి తీరవు, అవి మనం సరిగ్గా అడగలేదు. అది, 'అడగడం నేర్పడం సాయిపథం' అని నేను వ్రాసిన దాంట్లో ఉద్దేశ్యం ఏమిటంటే, చక్కగా అడగడం అంటే sentence form చెయ్యాలని కాదు. అడగడం నేర్పడం అంటే, ఏది అడగాలి? ఆ అడిగేటువంటి దీనికి ..... మనలో ఆ యొక్క అవగాహన, ఆ యొక్క నీడ్, దాని యొక్క క్లారిటీ మనకొస్తుంది. What we need? అనేటువంటి క్లారిటీ, దానిని పెంచడం. అప్పుడు సరిగ్గా అడగటమూ వస్తుంది, అది సరిగ్గానూ తీరుతుంది. అది, అడగడం నేర్పడం అంటే!

*– గురువుగారి సత్సంగభాషణల నుండి*


పరిమళించిన పరిపూర్ణ మానవత్వం!
పరిపూర్ణ మానవత్వమే దైవత్వం!!
gurukrupa.info
+91 83672 00045